www.suryaa.news
# ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక
వెల రూ.5/ - పేజీలు : 8 శనివారం 7 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 34
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## నేడు ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం


ప్రతి ఏడాది జూన్ 07న ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని జరుపుకుంటారు. మొట్టమొదటి సారిగా 2019లో ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. "ది ఫుచర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ" అనే నినాదంతో జెనీవాలోని అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహారభద్రత పై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ఏడాది కూడా ఈ దినోత్సవాన్ని సరకొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది..




# ఉగ్ర కుట్రలను సాగనివ్వం



- కశ్మీర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర హెచ్చరిక
- శ్రీనగర్‌లో చారిత్రక చినాబ్ వంతెనను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఎన్ని కుట్రలు చేసినా కశ్మీర్ అభివృద్ధి ఆగదు
- పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావించిన ప్రధాని
- ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు
- భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్‌కు అధికారికంగా అనుసంధానం



## ఛత్తీస్ గఢ్‌లో కాల్పుల మోత

- మరో మావోయిస్టు అగ్రనేత మృతి
- ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు
- తెలంగాణ మావోయిస్టు నేత మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్ మృతి
- భాస్కర్ తలపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్టు ప్రకటన
- మృతుడు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచరా వాసి
- ఘటనా స్థలంలో ఏకే-47 తుపాకీ స్వాధీనం

# టీటీడీ తరహాలో వైటీడీ అభివృద్ధి

- ఆరునూరైనా మూసీ ప్రక్షాళన చేస్తాం.
- ఇతర ప్రాజెక్టులూ పూర్తి చేస్తాం
- నాకేం కోరికలు లేవు.. రాష్ట్రాభివృద్ధి తప్ప..!
- కేసీఆర్.. ముందు మీ బిడ్డ ప్రశ్నలకు సమాధానం చెప్పండి
- నోటీసు ఇస్తే విచారణకు రాకుండా మాపై విమర్శలా?
- మీరిచ్చే శక్తితో ఆర్ఆర్ఆర్, భారత్ ఫ్యూచర్ సిటీని సైతం నిర్మిస్తాం.
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నల్గొండ/ తుర్కపల్లి

ఆనాడు నన్ను అకారణంగా జైలులో పెట్టారు. అనవసర విమర్శలు చేశారు. కేసీఆర్‌ను పడగొడతానని తొడగొట్టి చెప్పా.. ఇవాళ ముఖ్యమంత్రిగా మీ ముందున్నా. ఇంతకంటే ఇంకేం కావాలి. నాకు వేరే కోరికల్లేవు. దేశంలోనే ఆదర్శవంతంగా తెలంగాణను తీర్చిదిద్దడం తప్ప. అది నా కర్తవ్యం. మా ప్రభుత్వాన్ని పదేళ్లపాటు ఆశీర్వదించండి.. ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా ఒక ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. న్యూయార్క్, టోక్యో వంటి ప్రాంతాల్లా సమగ్రంగా - మిగతా2లో


# రూ.3 వేల కోట్ల రుణ సేకరణ

- బాండ్లను వేలానికి పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం
- అదనపు వ్యయం సర్దుబాటుకు ఏర్పాట్లు
- ఏప్రిల్ రాబడి రూ.16,473 కోట్లు
- వ్యయం రూ.16,466 కోట్లుగా కాగ్ వెల్లడి



హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూ.3 వేల కోట్ల రుణ సేకరణకు బాండ్లను వేలానికి పెట్టింది. వీటిని ఈ నెల 10వతేదీ వేలం వేయనున్నట్లు రిజర్వు బ్యాంకు శుక్రవారం వెల్లడించింది. ఈ నెలలో అదనంగా వ్యయం పెరుగుతున్నందున అందుకు అనుగుణంగా నిధుల సమీకరణకుగానూ ప్రభుత్వం ఈ రుణాలను సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రాల అవసరాల మేరకు వారానికోసారి రిజర్వుబ్యాంకు బాండ్లను వేలం వేసి, నిధులు సమకూర్చడం ఆనవాయితీ. ఈ నెలలో ఖరీఫ్(వానాకాలం) - మిగతా2లో



## జీ7 సదస్సుకు మోదీకి ఆహ్వానం

- భారత్-కెనడా సంబంధాల్లో సానుకూల పరిణామం
- కెనడా ప్రధాని మార్క్ కార్నీ నుంచి మోదీకి ఫోన్ కాల్
- పరస్పర గౌరవంతో కలిసి పనిచేస్తామని ఇరు నేతల ప్రకటన
- ఈ నెలలో కననాస్కిస్‌లో జీ7 సదస్సు

## క్లీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు

- క్రిటికల్ మినరల్స్ కోసం పలు దేశాలతో ఒప్పందాలు
- కోల్ ఇండియా లాంటి కేంద్ర సంస్థలు విదేశాల్లో గనుల నుంచి క్రిటికల్ మినరల్స్‌ను వెలికితీయాలి
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి




న్యూఢిల్లీ

కర్బన ఉద్గారాలను తక్కువగా విడుదల చేసే ఇంధనాలను(క్లీన్ ఎనర్జీ) ప్రోత్సహించడంలో భాగంగా లిథియం, కోబాల్ట్‌లతో పాటు అత్యంత అరుదైన ఖనిజ వనరులను(క్రిటికల్ మినరల్స్) వెలికితీసేందుకు ప్రయత్నాలు - మిగతా2లో



## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు చంపేస్తామంటూ బెదిరింపులు

- ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు హత్య బెదిరింపు
- పొరుగున ఉన్న ఘజియాబాద్ పీసీఆర్‌కు ఆగంతకుడి ఫోన్
- గురువారం రాత్రి 11 గంటలకు బెదిరించి, ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిన దుండగుడు
- సీఎం భద్రతను శుక్రవారం కట్టుదిట్టం చేసిన పోలీసులు
- ఫోన్ సిమ్ కార్డు యజమాని గుర్తింపు, దర్యాప్తు ముమ్మరం
- గతంలోనూ ఢిల్లీ సీఎంలపై దాడుల ఘటనలు

# ఈ నెల్లోనే విస్తరణ



- పీసీసీ కొత్త కార్యవర్గం కూడా..
- ఎమ్మెల్యేలు పనితీరుపై స్వీయసమీక్ష చేసుకోవాలి: మహేశ్ గౌడ్
- కేసీఆర్‌ను కాపాడేందుకు ఈటల
- వకాల్తా పుచ్చుకున్నారని ధ్వజం
- గ్రామస్థాయి, బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణం జరగాలి..
- పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలి

హైదరాబాద్

ఈ నెలలోనే పీసీసీ కార్యవర్గ నియామకంతో పాటు మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఉందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. ఎమ్మెల్యేలు తమ పనితీరును సమీక్షించుకోవాలని హితవు పలికారు. శుక్రవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సమక్షంలో జరిగిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశంలో సంబంధిత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామస్థాయి, బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణం జరగాలని.. పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పార్టీ సమర్థంగా - మిగతా2లో



## బనకచర్లపై కేంద్రం కీలక హామీ

- లేఖ రాసిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్
- మీడియాతో చిట్‌చాట్‌లో వెల్లడించిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్

ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఫిర్యాదులపై స్పందించి కేంద్రం కీలక హామీ ఇచ్చింది. తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసే ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఎలాంటి - మిగతా2లో

## ఆర్సీబీ మేనేజర్ అరెస్టు



- మరో ముగ్గురినీ అదుపులోకి...
- సీఎం రాజకీయ కార్యదర్శికి ఉద్వాసన
- ఇంటెలిజెన్స్ ఏడీజీపీపై బదిలీ వేటు

# టీటీడీ తరహాలో వైటీడీ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి చేస్తాం. మీరిచ్చే శక్తితో ఆర్ఆర్ఆర్, భారత్ ఫ్యూచర్ సిటీని సైతం నిర్మిస్తాం. "పదేళ్లు దోచుకుతిన్న రాబందులు మమ్మల్ని ప్రశ్నిస్తాయట.. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి సంబంధించి కమిషన్ నోటీసులు ఇస్తే, విచారణకు హాజరై జవాబు చెప్పాల్సింది పోయి మాపై విమర్శలు చేస్తున్నారు. గంధమల్ల రిజర్వాయర్‌కు నీళ్లెలా ఇస్తారని ఓ పెద్దమనిషి ప్రశ్నిస్తున్నారు. ఎస్సారెస్పీ, మిడ్ మానేరు వంటి ఎన్నో ప్రాజెక్టులు కట్టిన మాకు గంధమల్లకు నీళ్లు ఎలా ఇవ్వాలో తెలియదా? ఆరునూరైనా ఆ రిజర్వాయర్‌ను పూర్తి చేస్తాం" అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. భారాస నాయకులను లక్ష్యంగా చేసుకుని నిప్పులు చెరిగారు. ఆరునూరైనా మూసీ ప్రక్షాళన చేసితీరతామన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామంలో సుమారు రూ.1,051 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే తొమ్మిది అభివృద్ధి పనులకు సంబంధించి ఒకేచోట ఏర్పాటు చేసిన శంకుస్థాపన శిలాఫలాకాలను సీఎం ఆవిష్కరించారు. వీటిలో గంధమల్ల జలాశయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ప్రభుత్వ వైద్య కళాశాల భవనం, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 12 వార్డుల అభివృద్ధి పనులు తదితరాలున్నాయి. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమాల సందర్భంగా నిర్వహించిన బహిరంగసభలో సీఎం మాట్లాడారు. "గత సర్కారు పదేళ్ల హయాంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు వేయలేదు. రాష్ట్రంలోని 5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు మేం ఒకటో తేదీనే వేతనాలు జమ చేస్తున్నాం. ఉద్యోగులకు రెండు డీఏలు ప్రకటిస్తే మెచ్చుకోవాల్సింది పోయి విమర్శిస్తున్నారు. ఆనాడు కేసీఆర్ వాసాలమర్రికి వచ్చి ఆకుల ఆగవ్వకు అల్లనేరేడు పండు ఇచ్చి ఆసుపత్రిపాలు చేశారు. వాసాలమర్రిలో ఇళ్లు కూలగొట్టి శ్మశానంలా మార్చారు. ఆయన ఆగం చేసినా.. వాసాలమర్రి పరిస్థితిని బాగు చేయాలని మా నాయకులను ఆదేశిస్తున్నా. ఇవాళ కేసీఆర్‌కు ఒక నోటీసు ఇస్తేనే ఆగమాగం అవుతున్నారు. నెలల కొద్దీ జైలు జీవితం గడిపిన మేమేం అనుకోవాలి. ఆనాడు ప్రధానమంత్రిగా పనిచేసిన పీవీ నరసింహారావు ఒక కేసులో సెషన్స్ జడ్జి ముందు హాజరయ్యారు. మరి కేసీఆర్‌కు ఎందుకు మినహాయింపు? తన తండ్రి చుట్టూ దెయ్యాలున్నాయని ఆ ఇంటి ఆడబిడ్డ బహిరంగంగా ప్రకటించినా.. ఆ నాయకుడు సమాధానమివ్వకుండా ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. ముందు మీ బిడ్డ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి. ఇకపై ఆ పార్టీని బీఆర్ఎస్ అని పిలవద్దు. దెయ్యాల రాజ్య సమితి (డీఆర్ఎస్) అని పిలవాలి. ఆ పార్టీలో ఉన్న కొరివి దెయ్యాలను తెలంగాణ పొలిమేర వరకు తరిమికొట్టాలి.



**టీటీడీ తరహాలో వైటీడీ అభివృద్ధి**

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. టీటీడీలా యాదగిరిగుట్టకు వైటీడీ పేరిట ప్రత్యేక బోర్డు, కమిటీని ఏర్పాటు చేశాం. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఆనాటి ప్రభుత్వం యాదగిరిగుట్టను యాదాద్రి అని మార్చడం, గుట్టపైన సామాన్యుల దుకాణాలు తొలగించడం, భక్తులకు వసతులు లేకుండా చేయడంతో.. ఆ స్వామి ఆగ్రహించి ఆ పార్టీ ఓడిపోయేలా చేశారు. మేం అధికారంలోకి రాగానే యథాతథంగా యాదగిరిగుట్ట పేరును ఉంచాం. గుట్టపై భక్తులు నిద్ర చేసేందుకు త్వరలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. తిరుపతి తరహాలోనే గుట్టలో వైద్య కళాశాల, అన్ని కోర్సులతో ప్రపంచ స్థాయి యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం.

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం**

గత ఏడాది నవంబరు 8న నా పుట్టినరోజు సందర్భంగా లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని.. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని మాట ఇచ్చా. ఆరునూరైనా దీంతోపాటు మిగిలిన ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం. మూసీ పక్కన చిన్న ఇళ్లు వేసుకుని ఉన్న ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ ప్రజలను విపక్ష నాయకులు రెచ్చగొట్టి ప్రక్షాళనకు అడ్డుపడుతున్నారు. వారిని తొక్కుకుంటూ ముందుకు వెళతాం. ఆనాటి ప్రభుత్వంలో రూ.20 లక్షల కోట్లు బడ్జెట్‌లో కేటాయించామని గొప్పలు చెప్పిన నాయకులు.. రూ. 2 వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం పనులను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందించాం. ఇందిరా మహిళా శక్తి పథకం కింద రుణాలు అందించి పదేళ్లలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రుణాల చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జైవీర్ రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేలు, ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, శ్రీపాల్‌రెడ్డి, నెల్లికంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

**చెప్పిందే చేస్తాం: మంత్రి కోమటిరెడ్డి**

కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది తప్పక చేస్తుంది.. ఎక్కడికి వెళ్తే అక్కడ బూటకపు మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం భారాస నైజం. నాడు యాదాద్రిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పి అక్కడ భూములు కోల్పోయిన వారిని విస్మరించారు. ఆటో కార్మికులకు అన్యాయం చేశారు. మేం చెప్పిన విధంగా అధికారంలోకి రాగానే గుట్టపైకి ఆటోలను అనుమతించాం. భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఈ ప్రాంత ప్రజలకు మిషన్ భగీరథ జలాలు అందించాలని మంత్రి సీతక్కతో కలిసి రూ.210 కోట్ల పనులను ప్రారంభించాం. 3 నెలల్లో తాగునీరందిస్తాం.

**3 కోట్ల మందికి సన్న బియ్యం: మంత్రి ఉత్తమ్**

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని 3 కోట్ల జనాభాకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నది మా ప్రభుత్వం ఒక్కటే. ఎన్ని అడ్డంకులొచ్చినా రూ.540 కోట్లతో గంధమల్ల ప్రాజెక్టును పూర్తిచేసి 60 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, కృష్ణానదిపై లిఫ్ట్ ఇరిగేషన్ తదితర సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భూసేకరణకు ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకుంటే మూసీ కాలువలు పూర్తి చేస్తాం.

# బనకచర్లపై కేంద్రం కీలక హామీ


-మొదటిపేజీ తరువాయి

అనుమతులు, నిధులు ఇవ్వరాదని కోరుతూ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గత జనవరి 22న రాసిన లేఖకు స్పందిస్తూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ గత నెల 28న మరో లేఖ రాశారు. 'ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు ఏపీ నుంచి ఇంకా కేంద్రానికి అందలేదు. అందిన తర్వాత సంబంధిత నియమ నిబంధనలు, ట్రిబ్యునల్ తీర్పులు, అంతర్రాష్ట్ర ఒప్పందాలతోపాటు ఏపీ పునర్విభజన చట్టంలోని వివిధ నిబంధనల కింద ఆ ప్రతిపాదనలను మా శాఖ పరిధిలోని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) పరిశీలించాకే తగిన నిర్ణయం తీసుకుంటాం'అని ఈ లేఖలో సీఆర్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ శుక్రవారం సచివాలయంలో విలేకరులతో నిర్వహించిన ఇష్టాగోష్టి సమావేశంలో వెల్లడించారు. ప్రాజెక్టుకు కేంద్రం ఎలాంటి ఆర్థిక సహాయం చేయరాదని కోరుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి సైతం లేఖ రాసినట్టు గుర్తు చేశారు.

**నీళ్ల విషయంలో బీఆర్ఎస్ ద్రోహం**

సాగునీటి విషయంలో తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. నీళ్ల విషయంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణకు తీవ్ర అన్యాయం, ద్రోహం జరిగిందని స్పష్టం చేశారు. 2014 జూన్ 2 నాటికి శ్రీశైలం జలాశయం నుంచి మొత్తం 47,850 క్యూసెక్కులను మాత్రమే తరలించుకునే సామర్థ్యాన్ని ఏపీ కలిగి ఉండగా, బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో 2023 డిసెంబర్ నాటికి 1,11,400 క్యూసెక్కులకు ఏపీ పెంచుకుందని ఆరోపించారు. ఈ కాలంలో రోజుకు నీటి తరలింపు సామర్థ్యం 4.1 టీఎంసీల నుంచి 9.6 టీఎంసీలకు పెరిగిందన్నారు.

రాష్ట్ర విభజనకు ముందు 10 ఏళ్లలో శ్రీశైలం జలాశయం నుంచి 727.15 టీఎంసీలను ఏపీ తరలించుకోగా, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 12,01 టీఎంసీలను తరలించుకుందని లెక్కలు బయటపెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.64 వేల కోట్ల వృథా ఖర్చులను కృష్ణా బేసిన్‌లోని



ప్రాజెక్టులపై చేసి ఉంటే మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లోని ప్రాజెక్టుల కింద 25,64,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందేదన్నారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి నిర్వహించిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నాటి తెలంగాణ సీఎం కేసీఆర్ హాజరై ఏపీ, తెలంగాణ మధ్య నీటి విభజనపై కృష్ణా ట్రిబ్యునల్%–%2 నిర్ణయం తీసుకునే వరకు ఇదే తాత్కాలిక సర్దుబాటు కొనసాగుతుందని చెప్పి వచ్చారని ఆరోపించారు. గత ప్రభుత్వం రాతపూర్వకంగా ఈ తాత్కాలిక కోటాకు అంగీకరించడంతో దాన్ని తెలంగాణకు వ్యతిరేకంగా వాడుకోవడానికి ఏపీ ప్రభుత్వం కృష్ణా ట్రిబ్యునల్%–%2లో దాఖలు చేసిందన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే ఏపీలోని ముచ్చుమర్రి లిఫ్టు సామర్థ్యం 3,850 క్యూసెక్కుల నుంచి 6,300 క్యూసెక్కులకు, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యం 44వేల క్యూసెక్కుల నుంచి 92,592 క్యూసెక్కులకు పెరిగిందని చెప్పారు. బీఆర్ఎస్ సహకారంతోనే నాటి ఏపీ ప్రభుత్వం శ్రీశైలం జలాశయం నుంచి రోజుకు 3 టీఎంసీలను తరలించుకోవడానికి రాయలసీమ లిఫ్టును చేపట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు టెండర్లను అడ్డుకోవాల్సింది పోయి సజావుగా జరిగేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని, ఇందుకోసం టెండర్లకు ముందు జరగాల్సిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయాలని కేంద్రానికి లేఖ రాసిందన్నారు. బీఆర్ఎస్ వారు తమ ప్రభుత్వంపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, గోబెల్స్‌కు వారసులు కావడంతో వారి పేర్లను 'గోబెల్స్ రావు'గా మార్చాలని ఎద్దేవా చేశారు.

## ఈ నెల్లోనే విస్తరణ

-మొదటిపేజీ తరువాయి

పనిచేస్తేనే మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశముంటుందని తెలిపారు. ఉచిత బస్సు మొదలుకొని సన్న బియ్యం వరకు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఆశించిన స్థాయిలో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని.. కార్యకర్తలు నిరాశగా ఉన్నారని చెప్పారు. వారిని సమన్వయం చేయాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులుగా మనపై ఉందని వ్యాఖ్యానించారు. స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాల కోసం ఎమ్మెల్యేలు కృషి చేయాలని ఆయన అన్నారు.

**ఈటల.. కాళేశ్వరం నిధులతో సంబంధం లేదా?**

కేసీఆర్‌ను కాపాడేందుకు వకల్తా పుచ్చుకుని ఈటల రాజేందర్ కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ ఎదుట వివరణ ఇచ్చినట్టుగా ఉందని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. దేశమంతా కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కోడై కూస్తే.. అప్పటి ఆర్థికమంత్రి ఈటల ప్రాజెక్టు నిధులతో తనకు సంబంధం లేదని చెప్పడం హాస్యాస్పదమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ తప్పేమీ లేదన్నట్లుగా, అంతా క్యాబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని ఈటల బుకాయిస్తున్నారని విమర్శించారు. పక్కా ముందస్తు ప్లాన్ ప్రకారం కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల కూడబలుక్కొని ఒక్కటే సమాధానాలు చెప్పాలనుకున్నారన్నారు. కమిషన్ ఎదుట విచారణ అనంతరం ఈటల చేసిన వ్యాఖ్యలతో.. హరీశ్‌తో ఆయన రహస్యంగా భేటీ అయ్యారంటూ తాను చేసిన వ్యాఖ్యలే నిజమని తేలిందన్నారు. కాళేశ్వరం అవినీతిలో ఈటలకు సైతం వాటాలు ముట్టినందునే కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. 'ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచినట్లు ఈటల చెప్పడం ఆశ్చర్యంగా ఉంది. కేసీఆర్ కుటుంబానికి కాళేశ్వరం ఏటీఎంలా మారిందని.. వేల కోట్ల అవినీతి జరిగిందని మొత్తుకున్న ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ నేతలు ఇప్పుడేమంటారు? ఈటలతో పాటు మీకు కూడా కాళేశ్వరం కమీషన్లు అందాయా? బీఆర్ఎసతో బీజేపీకి ఉన్న లోపాయికారి ఒప్పందం మేరకే కేసీఆర్‌ను కాపాడేందుకు ఈటలతో వివరణ ఇప్పించారా? దీనిపై బీజేపీ నాయకత్వమే సమాధానం చెప్పాలి' అని అన్నారు.

## క్లీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు

-మొదటిపేజీ తరువాయి

జరుగుతున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అర్జెంటీనాలోని క్యాటామార్కా ప్రావిన్స్‌లో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాబిల్ ఇప్పటికే 15 వేల హెక్టార్ల ప్రాంతంలో లిథియాన్ని వెలికితీస్తోందని తెలిపారు. అరుదైన ఖనిజ వనరుల శుద్ధిపై శుక్రవారం ఢిల్లీలో జరిగిన సెమినార్‌లో కిషన్ రెడ్డి మాట్లాడారు. కోల్ ఇండియా, హిందుస్థాన్ కాపర్, సింగరేణి సంస్థలు దేశంలో, విదేశాల్లో గనులను సొంతం చేసుకుని, ఖనిజాల వెలికితీత పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విదేశాల్లో ఉన్న ఖనిజ వనరులను వెలికితీసి, దిగుమతి చేసుకోవడానికి ఆస్ట్రేలియా, అర్జెంటీనా, చిలీ వంటి దేశాలతో భారత్ ఇప్పటికే ద్వైపాక్షిక ఒప్పందం చేసుకున్నట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం భారత్ ఈ క్రిటికల్ మినరల్స్‌ను 100% విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు. 2040 నాటికి వీటి డిమాండ్ 4 నుంచి 6 రెట్లు పెరగనుందని కిషన్‌రెడ్డి చెప్పారు.

## రూ.3 వేల కోట్ల రుణ సేకరణ

-మొదటిపేజీ తరువాయి

పంట కాలం ప్రారంభంకానుంది. రైతుభరోసాకు రూ.9 వేల కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉంది. దానికితోడు కొత్త ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాల్సి రావడం, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ.10 వేల కోట్లకు చేరిన నేపథ్యంలో నెలకు రూ.700 కోట్ల చొప్పున దశల వారీగా చెల్లించడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం వంటి పరిణామాలతో.. సర్కారు రుణాలు సేకరిస్తున్నట్టు తెలుస్తోంది.

**మొదటి నెల పన్నుల రాబడి అంతంతమాత్రమే**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) తొలి నెల ఏప్రిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.5,230.99 కోట్ల రుణాలను సేకరించినట్లు 'కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్'(కాగ్) తాజా నెలవారీ నివేదికలో ప్రకటించింది. ఆ నివేదిక ప్రకారం...ఏప్రిల్ నెలలో సేకరించిన రుణాలతో కలిపి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.16,473.99 కోట్ల రాబడి సమకూరినట్టు కాగ్ వివరించింది. వీటిలో పన్నుల ద్వారా వచ్చిన రాబడి రూ.10,916.68 కోట్లుగా వెల్లడించింది. 2024–25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌లో పన్నుల ఆదాయం రూ.11,464.17 కోట్లతో పోలిస్తే ఒక్క నెలలో రూ.547.49 కోట్ల తగ్గుదల నమోదైనట్లు స్పష్టం చేసింది. ఈ ఏడాది మొత్తం పన్నుల ఆదాయం రూ.1,75,319 కోట్లు ఉంటుందని బడ్జెట్‌లో అంచనా వేయగా.. మొదటి నెల రూ.10,916.68 కోట్లే రావడం గమనార్హం.

**వడ్డీలకు రూ.2,260 కోట్లు**

ఈ ఆర్థిక సంవత్సరంలో సర్కారు మొత్తం వ్యయం రూ.2.63 లక్షల కోట్లకుపైగా ఉంటుందని బడ్జెట్‌లో అంచనా వేయగా.. తొలి నెల(ఏప్రిల్)లో వ్యయం రూ.16,466.63 కోట్లుగా నమోదైంది. ఈ ఖర్చులో పాత అప్పులపై వడ్డీలకు రూ.2,260 కోట్లు, ఉద్యోగుల జీతాలకు రూ.3,968 కోట్లు, విశ్రాంత ఉద్యోగుల పింఛన్లకు రూ.1,569 కోట్లు, రాయితీలకు రూ.4,187 కోట్లు, రెవెన్యూ ఖర్చులు రూ.3,275 కోట్లు తదితరాలున్నాయి. ఈ ఏడాది మొత్తమ్మీద రెవెన్యూ మిగులు రూ.2,738 కోట్లు ఉంటుందని అంచనా. అందుకు భిన్నంగా మొదటి నెలలోనేరూ.4,023 కోట్ల రెవెన్యూ లోటు నమోదైనట్లు కాగ్ వివరించింది.

## ప్రపంచంతోనే పోటీ పడేలా తెలంగాణ

మహబూబ్‌నగర్

'మాది ప్రజా ప్రభుత్వం..ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చడమే మా అంతిమ లక్ష్యం. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రపంచంతోనే పోటీ పడేలా తెలంగాణను తీర్చిదిద్దుకుంటున్నాం'అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మూసాపేట, నవాబ్‌పేటలలో శుక్రవారం మంత్రి జూపల్లితో కలిసి సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభల్లో భట్టి మాట్లాడుతూ తలాపున ఉన్న కృష్ణమ్మను ఈ ప్రాంతానికి మళ్లించడానికి ప్రయత్నం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని గుర్తు చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ కాలం వెళ్లదీసిందే తప్ప గుక్కెడు నీళ్లు ఇవ్వలేదన్నారు. ఎన్నికలకు ముందుగా నార్లపూర్ పంప్‌ను ఆన్ చేసి అరచేతిలో వైకుంఠం చూపించారని విమర్శించారు. తామే పాలమూరు పనులను పూర్తి చేస్తామన్నారు.బీఆర్ఎస్ పాలనలో నీళ్లు రాలేదని.. నిధులు ఆవిరయ్యాయని.. దొంగల్లా అందిన కాడికి దోచుకున్నారని భట్టి మండిపడ్డారు. నాటి పాలకులకు ప్రజలపై ప్రేమ లేదని వారి కుటుంబసభ్యులే వాస్తవాలను బయటపెడుతున్నారని తెలిపారు.

**అధికారం పోయిందనే కేసీఆర్‌కు దుఃఖం: జూపల్లి**

రాష్ట్రంలో 17 నెలల పాలన చూస్తుంటే తనకు దుఃఖం వస్తోందని వరంగల్ సభలో మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడ డాన్ని మంత్రి జూపల్లి ప్రస్తావిస్తూ.. అధికారం పోయిందని, కుటుంబసభ్యులకు పదవులు పోయాయనే ఆయనకు దుఃఖం వస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో 22 మంది ముఖ్యమంత్రులు పాలన చేస్తే రూ.65 వేల కోట్ల అప్పు ఉండగా.. కేవలం పదేళ్ల పాలనలో కేసీఆర్ రూ.7.30 లక్షల కోట్ల అప్పు చేశారని మండిపడ్డారు. 60 ఏళ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ వద్ద పార్టీ ఫండ్ రూ.15 కోట్లు ఉండగా, కేవలం పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్‌కు రూ.1,500 కోట్ల పార్టీ ఫండ్ ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మేఘారెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు చంపేస్తామంటూ బెదిరింపులు

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. దాంతో, అధికారులు అప్రమత్తమయ్యారు. ఆమె భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ నగర పోలీసు కంట్రోల్ రూమ్‌కు (పీసీఆర్) గురువారం రాత్రి ఓ ఆగంతకుడు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడినట్లు ఓ అధికారి వెల్లడించారు. ఘజియాబాద్ నగర డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిటీ) తెలిపిన వివరాల ప్రకారం, గురువారం రాత్రి 11 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి పీసీఆర్‌కు ఫోన్ చేసి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపుతామని బెదిరించాడు. ఆ తర్వాత వెంటనే తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన ఘజియాబాద్ పోలీసులు, తమ అంతర్రాష్ట్ర సమన్వయ విభాగం ద్వారా ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించారు. బెదిరింపు కాల్ వచ్చిన ఫోన్ నంబరుకు చెందిన సిమ్ కార్డు యజమానిని టెలికాం సంస్థ సహకారంతో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అయితే, గురువారం రాత్రి 11 గంటల నుంచి ఆ ఫోన్



స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో, నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ బెదిరింపు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా భద్రతా వలయాన్ని పటిష్టం చేయడంతో, ఆమె బహిరంగ కార్యక్రమాలు, ప్రజలతో సమావేశాలపై ఈ ప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రులపై ఇలాంటి బెదిరింపులు, దాడులు జరగడం కొత్తేమీ కాదు. గతంలో కూడా పలుమార్లు ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. 2019లో, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ ఆటోరిక్షా డ్రైవర్ చెంపదెబ్బ కొట్టారు. ఎన్నికల హామీలు నెరవేర్చలేదనే కోపంతో ఆ వ్యక్తి ఈ దాడికి పాల్పడ్డాడు. అంతకుముందు, 2016లో ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియంలో జరిగిన ఓ అధికారిక కార్యక్రమంలో కేజ్రీవాల్‌పై కొందరు నల్ల సిరా చల్లారు. నగరంలో సీఎన్‌జీ వాహనాలకు స్టిక్కర్లు జారీ చేయడంలో కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ పంజాబ్‌కు చెందిన ఓ సంస్థకు చెందిన మహిళ ఈ దాడి చేసింది. అప్పుడు కేజ్రీవాల్ తన ప్రభుత్వం అమలు చేసిన "సరి–బేసి" వాహన నియంత్రణ విధానం విజయంపై బహిరంగ సభలో ప్రసంగిస్తున్నారు. ఇక, 2025 ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో కూడా కేజ్రీవాల్ భద్రతకు సంబంధించి ఓ ఆందోళనకర ఘటన జరిగింది. ఢిల్లీలోని మాల్వియా నగర్ కాలనీలోని సావిత్రి నగర్ ప్రాంతంలో ఆయన పాదయాత్ర చేస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆయనపై ఓ ద్రవ పదార్థాన్ని విసిరారు. ప్రస్తుత బెదిరింపు ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# ఉగ్ర కుట్రలను సాగనివ్వం

జమ్ముకశ్మీర్ అభివృద్ధి ప్రస్థానంలో చినాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన ఒక కీలక మైలురాయి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, కుట్రలు పన్నినా కశ్మీర్‌లో ప్రగతిని ఎవరూ నిలువరించలేరని ఆయన స్పష్టం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం తొలిసారిగా కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని, శుక్రవారం ఈ ప్రతిష్ఠాత్మక వంతెనను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పహల్గామ్ దాడి ఘటనను, ఉగ్రవాదులకు బుద్ధి చెప్పిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆయన గుర్తుచేశారు. "మన పొరుగున ఉన్న దేశం పర్యాటకానికి, మానవత్వానికి శత్రువులా వ్యవహరిస్తోంది. ఇక్కడి పర్యాటకాన్ని దెబ్బతీసి, పేదల జీవనోపాధిని దెబ్బతీయాలని చూస్తోంది" అని ప్రధాని అన్నారు. పహల్గామ్ దాడిలో ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన ఆదిల్ హుస్సేన్ అనే పోనీవాలాను ఆయన స్మరించుకున్నారు. "కుటుంబ పోషణ కోసం కష్టపడే ఆదిల్ హుస్సేన్‌ను కూడా ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై మా పోరాటం ఆగదు. పాకిస్థాన్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు తిప్పికొడుతూనే ఉంది. ఉగ్ర కుట్రలకు మేం దీటుగా సమాధానమిస్తున్నాం" అని మోదీ తెలిపారు.



"కశ్మీర్‌లో పర్యాటకాన్ని నాశనం చేయాలనే దురుద్దేశంతో, దేశంలో అలజడి సృష్టించాలనే లక్ష్యంతోనే పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయకుల ప్రాణాలు తీశారు. దీనికి ప్రతీకారంగానే 'ఆపరేషన్ సిందూర్' ద్వారా మన సత్తా ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను మన బలగాలు నేలమట్టం చేశాయి. పాక్ నాయకత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు చేసినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరు" అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

**ఇంజినీరింగ్ అద్భుతం చినాబ్ వంతెన**

"ఈఫిల్ టవర్ కంటే ఎత్తైన చినాబ్ వంతెనను మనం నిర్మించుకున్నాం. ఇది భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి, సంకల్పానికి ప్రతీక" అని ప్రధాని కొనియాడారు. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం ఒక ప్రధాన పర్యాటక ఆకర్షణగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఈ వంతెన నిర్మాణంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. అయినప్పటికీ, మాతా వైష్ణోదేవి ఆశీస్సులతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో కశ్మీర్ కూడా భారత రైల్వే నెట్‌వర్క్‌తో పూర్తిగా అనుసంధానమైంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రైలు ప్రయాణం అనేది ఇప్పుడు వాస్తవరూపం దాల్చింది. ఈ రోజు కోసం ఎన్నో తరాలు ఎదురుచూశాయి" అని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర విషయాన్ని ప్రధాని పంచుకున్నారు. "సీఎం ఒమర్ అబ్దుల్లా గారు 8వ తరగతి చదువుతున్నప్పటి నుంచే ఈ ప్రాజెక్ట్ గురించి కలలు కన్నారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఆ కలను నెరవేర్చింది" అని మోదీ తెలిపారు. ఈ వంతెన ప్రారంభోత్సవం కశ్మీర్ అభివృద్ధిలో నవశకానికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు.

# ఆర్సీబీ మేనేజర్ అరెస్టు

బెంగళూరు

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద 11 మందిని బలిగొన్న తొక్కిసలాట కేసులో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మార్కెటింగ్ మేనేజర్ నిఖిల్ సొసలెను పోలీసులు అరెస్టు చేశారు. సుమంత్, డీఎన్ఏ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కు చెందిన కిరణ్, సునిల్ మాథ్యూను కూడా అదుపులోకి తీసుకున్నారు. నిఖిల్ సొసలె అరెస్టు సమయంలో నాటకీయ పరిణామాలు జరిగాయి. ఆయన ముంబై వెళ్లేందుకు భార్యతోపాటు విమానాశ్రయంలో ఉండగా పోలీసులు ఒక్కసారిగా దాడి చేసి పట్టుకున్నారు. ఆ తర్వాత మిగతా ముగ్గురినీ అదుపులోకి తీసుకొన్నారు. వారిని విచారించారు. ఐపీఎల్ విజేత జట్టు అయిన ఆర్సీబీ కోసం బుధవారం బెంగళూరులో విజయోత్సవాలు జరుపుతున్నట్టు ప్రకటించింది ఎవరు.. పాస్‌ల మంజూరు, ఉచిత ప్రదేశాల గురించి ప్రచారం చేసింది ఎవరనేది పోలీసులు ఆరా తీశారు. అనంతరం ఆ నలుగురినీ బెంగళూరులోని బౌరింగ్ ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. కోర్టు ఎదుట వారిని హాజరుపరచగా, వారికి కోర్టు 14రోజుల రిమాండ్ విధించింది. అనంతరం నలుగురినీ పరప్పన అగ్రహార జైలుకు తరలించారు.




**ఫిర్యాదు చేసిన అధికారే సస్పెండయ్యారు**

ఆర్సీబీ మార్కెటింగ్ మేనేజర్ నిఖిల్ సొసలెకు హైకోర్టులో ఉపశమనం లభించలేదు. నిఖిల్ సొసలెను పోలీసులు అరెస్టు చేయడాన్ని ప్రశ్నిస్తూ ఆయన భార్య మాళవిక కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. 'మా రెండేళ్ల చిన్నారితో కలిసి నేను, నా భర్త ఎయిర్‌పోర్ట్‌లో ఉండగా ఆయనను అరెస్టు చేశారు. ఈ సమయంలో పోలీసులు మా ప్రాథమిక హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించారు. సీఎం సిద్దరామయ్య చెప్పారంటూ కనీస విచారణ లేకుండా, నోటీసులు ఇవ్వకుండా నా భర్తను అరెస్టు చేశారు" అని ఆ పిటిషన్‌లో తెలిపారు. శుక్రవారం కోర్టు ఈ పిటిషన్‌పై విచారణ జరిగింది. నిఖిల్ తరఫున సీనియర్ న్యాయవాది సందేశ్‌చౌట వాదనలు వినిపించారు. నిఖిల్‌ను శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటలకు అరెస్టు చేశారన్నారు. ఆయనపై ఫిర్యాదు చేసిన పోలీసు అధికారే సస్పెండ్ అయ్యారని కోర్టుకు వివరించారు. అరెస్టు చట్టపరంగా లేదని వాదించారు. సుదీర్ఘ వాదనల అనంతరం కేసును న్యాయమూర్తి ఈ నెల 9వ తేదీకి వాయిదా వేశారు. కాగా, తొక్కిసలాట ఘటనపై కబ్బన్‌పార్క్ పోలీసులు మరో కేసు నమోదు చేశారు.

**కొనసాగుతున్న వేట్లు..**

తొక్కిసలాట ఘటనకు బాధ్యులుగా భావించిన మరికొందరిని సిద్దరామయ్య ప్రభుత్వం శుక్రవారం సస్పెండ్ చేసింది. ఈ ఘటనపై సకాలంలో స్పందించలేదంటూ ఇంటెలిజెన్స్ ఏడీజీపీ హేమంత్ నింబాల్కర్‌ను బదిలీ చేసింది. బెంగళూరు సీపీ, ఏసీపీ, డీసీపీలను ఇప్పటికే సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సీఎం రాజకీయ కార్యదర్శి కె.గోవిందరాజు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నారు. ప్రొటోకాల్ పాటించలేదని, ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆయనను సీఎం రాజకీయ కార్యదర్శి హోదా నుంచి తొలగించారు.

**తప్పు ఆర్సీబీ, సర్కారులదే : కేఎస్‌సీఏ**

తొక్కిసలాట కేసులో కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌కు (కేఎస్‌సీఏ) హైకోర్టులో ఊరట లభించింది. అసోసియేషన్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. అయితే.. కేసును రద్దు చేయడానికి మాత్రం నిరాకరించింది. ఈ కేసులో పోలీసులు అరెస్టులకు సిద్ధం కాగా, కేఎస్‌సీఏ అధ్యక్షుడు రఘురాం భట్, కార్యదర్శి ఎ.శంకర్, కోశాధికారి ఈఎస్ జయరాం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వారి తరఫున శుక్రవారం హైకోర్టులో న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. స్టేడియం వద్ద చేరిన ప్రజలను నియంత్రించాల్సిన బాధ్యత ఆర్సీబీ, పోలీసులదేనని తెలిపారు. విధానసౌధ వద్ద సన్మాన కార్యక్రమానికి సీఎం, డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. కాగా, తొక్కిసలాట ఘటనపై కాంగ్రెస్ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. శాంతిభద్రతల విషయంలో కనీస జాగ్రత్తలు అవసరం లేదా..? అని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీంతో గురువారం కేబినెట్ భేటీకి ముందే సిద్దరామయ్య తన ఆప్తులైన మంత్రులు జమీర్ అహ్మద్, శివానందపాటిల్, బైరతి సురేశ్‌లతో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. సన్మాన ఏర్పాట్లు, ఇతర హడావుడికి డిప్యూటీ సీఎం శివకుమార్‌దే బాధ్యత అని ఆమంత్రులు తప్పుబట్టినట్లు తెలుస్తోంది.

## జీ7 సదస్సుకు మోదీకి ఆహ్వానం

భారత్, కెనడా దేశాల మధ్య గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభన తొలగిపోయి, ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైనట్లు తెలుస్తోంది. కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో హయాంలో తీవ్రంగా దెబ్బతిన్న ఇరు దేశాల సంబంధాలు, ఆయన తర్వాత ప్రధాని పీఠమెక్కిన మార్క్ కార్నీ చొరవతో తిరిగి గాడిన పడుతున్నాయని స్పష్టమవుతోంది. ఈ నెలలో కెనడాలో జరగనున్న జీ7 శిఖరాగ్ర సదస్సుకు హాజరుకావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీని మార్క్ కార్నీ స్వయంగా ఆహ్వానించడమే ఇందుకు నిదర్శనం. ఈ ఆహ్వానాన్ని స్వీకరించిన ప్రధాని మోదీ, కార్నీతో భేటీ కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ శుక్రవారం తనకు ఫోన్ చేశారని, ఈ సందర్భంగా ఆయనకు ఎన్నికల విజయం పట్ల అభినందనలు తెలిపి, జీ7 సదస్సు ఆహ్వానానికి ధన్యవాదాలు తెలియజేశానని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "కెనడా ప్రధాని మార్క్ కార్నీ నుంచి ఫోన్ కాల్ రావడం సంతోషంగా ఉంది. ఆయన ఇటీవలి ఎన్నికల విజయానికి అభినందనలు తెలిపాను. కనానాస్కిస్‌లో జరిగే జీ7 సదస్సుకు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాలుగా, లోతైన ప్రజా సంబంధాలు కలిగిన భారత్, కెనడా పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాల ప్రాతిపదికన నూతనోత్సాహంతో కలిసి పనిచేస్తాయి. సదస్సులో మన భేటీ కోసం ఎదురుచూస్తున్నాను" అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి 17 వరకు జీ7 సమావేశాలు జరగనున్నాయి.

## ఛత్తీస్ గఢ్‌లో కాల్పుల మోత

గత కొన్ని రోజులుగా మావోయిస్టులకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల కాలంలో జరిగిన ఎన్ కౌంటర్లలో మావోయిస్టు అగ్రనేతలు మృతి చెందడం తెలిసిందే. తాజాగా మరో మావోయిస్టు అగ్రనేత హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య తీవ్రస్థాయిలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టు పార్టీకి చెందిన కీలక నేత, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్ (45) మృతి చెందినట్లు అధికారులు ధృవీకరించారు. మృతుడు భాస్కర్ స్వస్థలం తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మండలం పరిధిలోని పొచరా గ్రామంగా గుర్తించారు. వివరాల్లోకి వెళితే, బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), కోబ్రా (కమెండో బెటాలియన్ ఫర్ రెజల్యూట్ యాక్షన్) దళాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు తారసపడిన మావోయిస్టులు కాల్పులకు దిగారు. అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరపడంతో ఇరువర్గాల మధ్య కొంతసేపు భీకర పోరు నడిచింది. కాల్పులు ముగిసిన అనంతరం ఘటనా స్థలంలో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టగా, ఒక మావోయిస్టు మృతదేహాన్ని గుర్తించారు. మృతుడిని తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్‌గా నిర్ధారించారు. భాస్కర్ తలపై రూ.25 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే–47 రైఫిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌తో మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది. ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉండే అవకాశం ఉండటంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు.

## మంత్రి మండలి ఆమోదంతోనే బ్యారేజీల నిర్మాణం

హైదరాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలు నాటి భారాస మంత్రి మండలి నిర్ణయంతోనే జరిగాయని ఆ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేసి, ప్రస్తుతం భాజపా ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్ పేర్కొన్నారు. బ్యారేజీలపై న్యాయ విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట ఈటల శుక్రవారం హాజరయ్యారు. బహిరంగ విచారణలో భాగంగా కమిషన్ ఆయనను క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో ఉన్న కమిషన్ కార్యాలయంలో మధ్యాహ్నం అరగంట పాటు విచారించింది. ఈటలను మొత్తం 19 ప్రశ్నలను అడిగి.. వాటికి ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని నమోదు చేసింది.

**నీటి లభ్యత లేకనే ప్రాజెక్టు మార్పు**

గత ప్రభుత్వంలో ఏ సమయంలో ఆర్థికమంత్రిగా పని చేశారు.. మూడు బ్యారేజీలపై నిర్ణయం ఎవరు తీసుకున్నారు.. అంటూ జస్టిస్ ఘోష్ ఈటల రాజేందర్‌కు పలు ప్రశ్నలు వేశారు. వాటికి ఈటల సమాధానాలు ఇస్తూ.. "2014 జూన్ 2 నుంచి 2018 డిసెంబరు 18 వరకు అప్పటి ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేశా. మేడిగడ్డ బ్యారేజీ కంటే ముందు రూ.38 వేల కోట్లతో తుమ్మిడిహెట్టి వద్ద నుంచి నీటిని ఎత్తిపోసేందుకు ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టగా.. అనుమతుల విషయంలో కేంద్ర జలసంఘం, మహారాష్ట్ర ప్రభుత్వం పలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. మహారాష్ట్రలో ముంపు ఉండటం, రక్షిత అటవీ ప్రాంతం మునుగుతుండటంతో తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల నుంచి 148 మీటర్లకు తగ్గించాలని మహారాష్ట్ర సూచించింది. ఈ ప్రాజెక్టు ద్వారా 30 టీఎంసీలు పట్టణ ప్రాంతాలకు, 15 టీఎంసీలు పరిశ్రమలకు, 10 టీఎంసీలు గ్రామీణ ప్రాంతాల తాగునీటికి, 16.15 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. కానీ అందుకు తగినట్లు తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదు. దీంతో బ్యారేజీని మేడిగడ్డకు మార్చాం. దీనికి సంబంధించి టెక్నికల్ కమిటీ క్షేత్రస్థాయి అధ్యయనం చేసింది. ఈ క్రమంలో పునరాకృతిపై నాటి సీఎం కేసీఆర్ క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయించారు. నాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఛైర్మన్‌గా ఉన్న కమిటీలో నాతోపాటు రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సభ్యులుగా నియమించారు. టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదికపై క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించి సభ్యుల సంతకాలతో ప్రాజెక్టు పునరాకృతి (రీడిజైన్)కి, మూడు బ్యారేజీల నిర్మాణానికి నిర్ణయించాం. ఆ తరువాత సబ్ కమిటీ నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ముందు పెట్టగా మంత్రి మండలి మొత్తం ఆమోదం తెలిపింది. మొదట కాళేశ్వరం ప్రాజెక్టును రూ.63 వేల కోట్లతో ప్రతిపాదించగా.. రైతుల నుంచి డిమాండ్లు రావడం, నిర్మాణం జరిగే కొద్దీ వచ్చిన మార్పులతో రూ.85 వేల కోట్ల వరకు పెరిగింది. ఈ రోజుకు ఎంత అయిందో నాకు తెలియదు" అని పేర్కొన్నారు.

**కార్పొరేషన్ ద్వారానే నిధుల విడుదల**

బ్యారేజీలను ఎవరు నిర్ణయించారు? సబ్ కమిటీ నిర్ణయం మేరకే పునరాకృతితో ప్రాజెక్టు చేపట్టారా? మూడు బ్యారేజీల నిర్మాణాలను ప్రతిపాదించింది నిపుణుల కమిటీ కాదా? కాళేశ్వరం కార్పొరేషన్ లక్ష్యం ఏంటి.. అనే ప్రశ్నలకు ఈటల సమాధానమిస్తూ... "గోదావరిపై ఎక్కడెక్కడ బ్యారేజీలు నిర్మించాలనే దానిపై నిపుణుల కమిటీ అధ్యయనం చేశాక మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద నిర్మించాలనే నిర్ణయం జరిగింది. ప్రతి నిర్మాణం కూడా మంత్రి మండలి ఆమోదంతోనే జరిగింది. కొత్త రాష్ట్రం కావడంతో ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల వెసులుబాటు కోసం ప్రత్యేకంగా (ఎస్పీవీ) కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నీటిపారుదల నిపుణుడు హరిరాంను దానికి ఛైర్మన్‌గా నియమించింది. కార్పొరేషన్ తీసుకున్న రుణాలకు గ్యారంటీగా ప్రభుత్వం సంతకాలు చేసింది. నిధుల విడుదల అంతా కార్పొరేషన్ ద్వారానే జరిగింది. ఆర్థికశాఖకు సంబంధం లేదు" అని పేర్కొన్నారు. ప్రభుత్వ బడ్జెట్ నుంచి కాకుండా బ్యారేజీల నుంచి నీటి వినియోగంతో వచ్చే రెవెన్యూ ద్వారా రుణాల చెల్లింపులు చేస్తామంటూ విజయా బ్యాంకుతో చేసుకున్న రుణ ఒప్పందంలో కేఐపీసీఎల్ ప్రత్యేకంగా పేర్కొంది కదా.. అని కమిషన్ ప్రశ్నించగా.. "వివిధ కేటగిరీల కింద నీటి సరఫరా ద్వారా వచ్చే రాబడి నుంచి చెల్లింపులు చేయాలని కార్పొరేషన్ నిర్ణయించింది" అని ఈటల బదులిచ్చారు. 2015 ఆగస్టు 13న రూ.5.95 కోట్లతో డీపీఆర్ రూపకల్పనకు ప్రభుత్వం వ్యాప్కోస్‌కు చెల్లింపులకు ఉత్తర్వులు ఇచ్చింది కదా అన్న ప్రశ్నకు మంత్రి మండలి ఆమోదంతోనే అది జరిగిందని అన్నారు.

# పుస్తకాల రవాణాకు ఉత్తమమార్గం



భారతీయ తపాలా శాఖ ఎల్లప్పుడూ తన వినియోగదారుల మారుతున్న అవసరాలను గుర్తించి, వారికి మరింత మెరుగైన, వినూత్నమైన సేవలను అందించడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటుంది. విద్యార్థులు విజ్ఞానాన్ని అభ్యసించేందుకు, పుస్తకాలను అమితంగా ప్రేమించే పాఠకుల ప్రత్యేకమైన ఆకాంక్షలను నెరవేర్చడానికి, వారికి సౌకర్యవంతంగా ఉండేలా 'జ్ఞాన పోస్ట్' అనే ఒక ప్రత్యేకమైన సేవను ప్రారంభించింది. ఈ వినూత్నమైన సేవ ద్వారా విద్యార్థులు, పుస్తక ప్రియులు తమకు అవసరమైన పుస్తకాలను, విద్యా సంబంధిత మెటీరియల్‌ను దేశంలోని ఏ ప్రాంతానికైనా పోస్ట్ ఆఫీస్ ద్వారా చాలా సులభంగా, వేగంగా, విశ్వసనీయంగా పంపడానికి లేదా స్వీకరించడానికి అవకాశం లభిస్తుంది. గతంలో అందుబాటులో ఉన్న 'ప్రింటెడ్ బుక్ పోస్ట్' సేవ కొన్ని నిర్దిష్టమైన పరిమితులను కలిగి ఉండటం వలన, దానిని గత సంవత్సరం అక్టోబర్ నెలనుండి పూర్తిగా నిలిపివేసి, విద్యార్థుల ఉన్నతమైన విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, వారి సౌలభ్యం కోసం ప్రత్యేకంగా ఈ 'జ్ఞాన పోస్ట్' సేవను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ నూతన సేవ విద్యార్థులకు, పుస్తక ప్రియులకు ఒక గొప్ప వరంగా నిలుస్తుంది. 'జ్ఞాన పోస్ట్' సేవ ద్వారా పుస్తకాలను పంపడానికి అయ్యే ఖర్చు చాలా సరసమైనదిగా, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయించబడింది. ఈ సేవను ఉపయోగిం చుకునే ఎక్కువ మంది విద్యార్థులు, పుస్తక ప్రియులకు ఇది ఆర్థికంగా కూడా భారంగా ఉండదు. 300 గ్రాముల బరువు వరకు ఉండే పుస్తకాల కోసం కేవలం 20 రూపాయలు మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. ఇది తక్కువ చెల్లింపు కావడంతో ఈ సేవను సులభంగా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా మీరు పంపిన పుస్తకం ప్రయాణాన్ని, అది ప్రస్తుతం ఏ స్థితిలో ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలనుకుంటే, భారతీయ తపాలా శాఖ 'ట్రాక్ అండ్ ట్రేస్' అనే ఒక అదనపు, అత్యంత ఉపయోగకరమైన సౌకర్యాన్ని కూడా అందిస్తోంది. ఈ సౌకర్యాన్ని పొందడానికి, మీరు అదనంగా మరో 17 రూపాయలు మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. దీని ద్వారా, మీరు మీ పుస్తకం ప్రస్తుత స్థానాన్ని, అది ఎప్పుడు డెలివరీ అవుతుందో మీ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ఎక్కడి నుండైనా సులభంగా తెలుసుకోవచ్చు. ఈ సౌకర్యం పంపినవారికి, స్వీకరించేవారికి కూడా మరింత భద్రతా భావాన్ని, మనశ్శాంతిని కలిగిస్తుంది. తద్వారా వారు తమ వస్తువు డెలివరీ గురించి నిశ్చింతగా ఉండగలరు.

'జ్ఞాన పోస్ట్' ద్వారా పంపడానికి అనుమతించబడిన వివిధ రకాల పుస్తకాలు: గుర్తింపు పొందిన విద్యా బోర్డులు (ఉదాహరణకు: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ – సిబిఎస్‌సి, స్టేట్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ – ఎస్ఎస్‌సి, ఇండియన్ సర్టిఫికేట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ –ఐసిఎస్ఇ), భారత ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వాలచే గుర్తింపబడిన విశ్వవిద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు వారి కరస్పాండెన్స్ (దూరవిద్య) లేదా రెగ్యులర్ (ప్రత్యక్ష) కోర్సుల సిలబస్‌లో సూచించబడిన అన్ని రకాల ప్రామాణికమైన, విద్యా సంబంధిత పుస్తకాలను ఈ ప్రత్యేకమైన సేవ ద్వారా పంపవచ్చు. ఇది విద్యార్థులకు వారి విద్యాభ్యాసానికి అవసరమైన ముఖ్యమైన స్టడీ మెటీరియల్‌ను ఎటువంటి ఇబ్బందిలేకుండా, చాలా త్వరగా పొందడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, వివిధ రకాల పోటీ పరీక్షలకు (ఉదా: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ –యుపిఎస్‌సి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ – ఎపిపిఎస్‌సి, తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ – టిఎస్‌పిఎస్‌సి, బ్యాంక్ పరీక్షలు, వివిధ ప్రవేశ పరీక్షలు – జెఇఇ, నీట్, ఎంసెట్ మొదలైనవి) సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఉపయోగించే ప్రామాణికమైన, సిలబస్‌కు సంబంధించిన అన్ని రకాల సహాయక పుస్తకాలను కూడా ఈ సేవ ద్వారా పంపడానికి అనుమతి ఉంది. వీటితోపాటు, సమాజం వివిధ ముఖ్యమైన అంశాలైన సంస్కృతి, మతం, ఇతర సామాజిక సంబంధిత విషయాలకు సంబంధించిన విలువైన సాహిత్యం, ఏదైనా సంబంధిత భారతీయ చట్టానికి పూర్తిగా లోబడి అధికారికంగా జారీ చేయబడిన లేదా ప్రచురించబడిన పుస్తకాలను కూడా 'జ్ఞాన పోస్ట్' ద్వారా పంపవచ్చు.అయితే, ఈ విషయంలో భారతీయ తపాలా శాఖ నిర్దేశించిన అన్ని నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటిం చవలసి ఉంటుంది. 'జ్ఞాన పోస్ట్' సేవను ఉపయోగిం చడానికి నియమాలు: ఈ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా, పంపినవారు, స్వీకరించేవారు ఇద్దరూ ఎటువంటి అనవసరమైన సమస్యలు లేకుండా ఈ సేవ పూర్తిస్థాయి ప్రయోజనాలను పొందవచ్చు. మొదటగా 'జ్ఞాన పోస్ట్' ద్వారా పంపే ప్రతి ప్యాకెట్ బరువు విషయంలో ఒక నిర్దిష్ట పరిమితిని భారతీయ తపాలా శాఖ స్పష్టంగా నిర్దేశించింది. మీరు పంపే ప్రతి ప్యాకెట్ తప్పనిసరిగా కనీసం 300 గ్రాముల బరువును కలిగి ఉండాలి. అంతకంటే తక్కువ బరువు ఉన్న చిన్న ప్యాకెట్‌లను ఈ ప్రత్యేకమైన సేవ ద్వారా పంపడానికి అనుమతించబడదు. అదే సమయంలో మీరు పంపే ప్యాకెట్ గరిష్ట బరువు మాత్రం 5 కిలోలను మించకూడదు. ఒకవేళ పంపాలనుకుంటున్న ప్యాకెట్ 5 కిలోల కంటే ఎక్కువ బరువును కలిగి ఉంటే, అది 'జ్ఞాన పోస్' సేవకు అర్హత పొందదు. దానిని సాధారణ పార్సల్ సేవ ద్వారా మాత్రమే పంపవలసి ఉంటుంది. అందువల్ల, పంపే ముందు మీ ప్యాకెట్ బరువును సరిగ్గా తనిఖీ చేసుకోవడం చాలా ముఖ్యం. రెండవది 'జ్ఞాన పోస్ట్' సేవ ప్రధాన, ముఖ్యమైన ఉద్దేశం వ్యక్తిగత, విద్యా సంబంధిత అవసరాలను మాత్రమే తీర్చడం. అందువల్ల ఎలాంటి వాణిజ్యపరమైన పుస్తకాలను (అంటే, వ్యాపార లాభాలకోసం పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి తిరిగి విక్రయించే ఉద్దేశంతో ఉన్న పుస్తకాలు) ఈ ప్రత్యేకమైన సేవద్వారా పంపడానికి ఖచ్చితంగా అనుమతి లేదు. ఈ నియమం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఈ సేవ నిజంగా విద్యను అభ్యసించే విద్యార్థులు, జ్ఞానాన్ని పొందాలనుకునే పాఠకులకు మాత్రమే అందుబాటులో ఉండాలి, వ్యాపార ప్రయోజనాల కోసం కాదు. మూడవది, ఒక నిర్దిష్ట, క్రమమైన వ్యవధిలో క్రమం తప్పకుండా ప్రచురించబడే పుస్తకాలు, పత్రికలు లేదా ఇతర క్రమానుగత ప్రచురణలు ఈ సేవ ద్వారా పంపడానికి అర్హత పొందవు. ఉదాహరణకు, వారపత్రికలు, పక్షపత్రికలు, నెలవారీ మ్యాగజైన్‌లు, రెండు నెలలకోసారి వచ్చే ప్రచురణలు, త్రైమాసిక పత్రికలు, అర్ధ వార్షిక పత్రికలు, ఇలాంటి ఇతర క్రమానుగత ప్రచురణలను 'జ్ఞాన పోస్ట్' ద్వారా పంపకూడదు. ఈ నియమం ముఖ్య కారణం ఏమిటంటే, ఈ సేవ ప్రత్యేకంగా విద్యా సంబంధిత పుస్తకాలు, స్టడీ మెటీరియల్ కోసం మాత్రమే ఉద్దేశించబడింది, క్రమం తప్పకుండా వచ్చే పత్రికల వంటి వాటి కోసం కాదు. నాల్గవది, మీరు పంపే పుస్తకాలపై కేవలం పుస్తకాల జాబితా లేదా విషయ సూచిక మాత్రమే ఉండాలి. పుస్తకాల రచయిత పేరు లేదా ప్రచురణకర్త పేరు వంటి సమాచారం ఉండవచ్చు. కానీ ఎలాంటి ప్రకటనలు (అంటే, ఇతర ఉత్పత్తులు లేదా సేవలను ప్రోత్సహించే ప్రకటనలు) పుస్తకాలపై లేదా ప్యాకెట్‌లో ఉండకూడదు. ప్రకటనలు లేని స్వచ్ఛమైన విద్యా సంబంధిత మెటీరియల్‌ను మాత్రమే ఈ సేవ ద్వారా పంపాలి. ఒకవేళ ప్రకటనలు ఉన్నట్లు కనుగొనబడితే, మీ ప్యాకెట్ సాధారణ పార్సల్ ఛార్జీలకు లోబడి ఉంటుంది. చివరగా, మీరు పంపే ప్యాకెట్‌లోని ప్రతి పుస్తకంపై తప్పనిసరిగా ప్రింటింగ్ ప్రెస్ పేరు లేదా పుస్తకాన్ని ప్రచురించిన ప్రచురణకర్త పేరు స్పష్టంగా ముద్రించి ఉండాలి. ఈ ముఖ్యమైన నియమం పుస్తకం మూలాన్ని, దాని ప్రామాణికతను నిర్ధారించడానికి సహాయపడుతుంది. ఈ నియమాలన్నింటినీ మీరు తప్పనిసరిగా పాటించడం ద్వారా, 'జ్ఞాన పోస్ట్' సేవను ఎటువంటి ఇబ్బంది లేకుండా, చాలా సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు. 'జ్ఞాన పోస్ట్' సేవ భారతీయ తపాలా శాఖ ఒక గొప్ప విజయవంతమైన ప్రయత్నం. ఇది విద్యార్థులు, పుస్తక ప్రియులకు సరసమైన ధరలలో వేగవంతమైన, సురక్షితమైన పుస్తకాల పంపిణీ సేవను అందిస్తుంది. ఈ సేవ ద్వారా విద్యా సంబంధిత పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్రామాణికమైన సాహిత్యాన్ని సులభంగా పంపవచ్చు, ఇది విద్యా రంగానికి ఒక పెద్ద మద్దతుగా నిలుస్తుంది. ఈ నూతన సేవ విద్యార్థుల జీవితాలను సులభతరం చేస్తుంది, జ్ఞానవ్యాప్తికి ఒక ముఖ్యమైన సాధనంగా మారుతుంది.

# పోషకాహార లోపమే వ్యాధులకు మూలం

మొట్టమొదటి సారిగా 2019లో ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. "ది ఫుచర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ" అనే నినాదంతో జెనీవాలోని అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహారభద్రత పై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ఏడాది కూడా ఈ దినోత్సవాన్ని సరకొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్య రాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహి స్తుంది ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలి వరకు ప్రతి ఒక్కరి పాత్ర ఉంది. ఆహార భద్రత కోసం తగు చర్యలు తీసుకునేలా ప్రపంచ దేశాలను ప్రోత్సహించడం, ఆహార కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చూడడం, ప్రజలు రకరకాల వ్యాధులను ఎదుర్కోనేలా వారికి పౌష్టికరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చేయడం వంటివి తమ ప్రధాన ఎజెండాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది. ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని యొక్క విలువ తెలుస్తుంది. ఆహరం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించ డానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబందించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం జరుపుకుంటారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే... అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకుంటే... ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగు తామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు



కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు.అలాగే వ్యాధుల బారిన పడకుండా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం.ఆహారం కలుషితమయ్యేందుకు, తద్వారా అనారోగ్యం కలిగేందుకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్న జీవులు కారణం. అధిక మోతాదులో వాడే రసాయనిక ఎరువులు, నిల్వ చేసేందుకు, రుచి కల్పించేందుకు ఉపయోగించే రసాయనాలు కూడా చేటు చేసేవే. ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గ చూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, లక్షల, కోట్ల పంచ వర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావటానికి ఉపయోగపడ్డాయి తప్ప, సగటు మనిషి ఆకలి తీర్చటంలో విఫలమయ్యాయి. దేశ స్థూల జాతీయాదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు, జాతులకు ఆహార భద్రత కల్పించటంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడి ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహా వృక్షాలై పాలకుల ప్రజాస్వామ్య వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవటంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.

# విధానాలతోనే పర్యావరణ విధ్వంసం

ఐక్యరాజ్యసమితి మానవతావాద చీఫ్ జారీ చేసిన తాజా హెచ్చరిక ప్రకారం 14,000 మంది పాలస్తీనా పిల్లలు ఆకలితో మరణం అంచున ఉన్నారు. దాదాపు 20 నెలలు అంతర్జాతీయంగా గుర్తించిన మారణహోమం భయానక దృశ్యాలు మన వైపు తిరిగి చూస్తున్నాయి. ఇది అభివృద్ధి చెందుతున్న నాగరికతను ప్రత్యక్షంగా నాశనం చేయడం, స్థానిక ప్రజలను బలవంతంగా స్థానభ్రంశం చేయడం, క్రూరమైన హత్యలకు మన తెరలను స్తబ్దుగా చేసింది. నిస్పృహకు గురిచేసింది. శిథిలాల పర్వతంగా మారిన గాజా చిత్రాలు, విధ్వంసక చర్యలు మన ప్రపంచ భవిష్యత్తుకు ఎలాంటి అర్థాన్ని ఇస్తాయో చూపించే భయంకరమైన చిత్రం మాత్రమే.అంతర్జాతీయ సమాజంలో లేదా ప్రపంచ క్రమంలో కూడా ఈ పరిమాణంలో విధ్వంసం ఆపగల నైతిక దిక్సూచి ఉందనే అపోహను బద్దలు కొట్టింది. పాలస్తీనాలో జరుగుతున్నది ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో స్థానిక భూములు, సంస్కృతి, ఉనికిని బెదిరించే విధ్వంసం, స్థానభ్రంశం ధోరణులను పరిశీలిస్తే మన భవిష్యత్ సైతం ఆందోళనకరంగా కనిపిస్తుంది. స్థానిక ప్రజలు సంరక్షకులుగా ఉన్న పర్యావరణాన్ని నాశనం చేయడం, సహజ వనరులను దోచుకోవడం, విధ్వంసకర అభివృద్ధి ఎజెండా ద్వారా కార్పొరేట్ దోపిడీని మరింతగా చేయడం రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. వాతావరణ మార్పుపై బోర్డు రూమ్ చర్చలు ప్రపంచ వేదికలపై కొనసాగుతున్నప్పటికీ, ఎయిర్ కండిషన్డ్ హాళ్ల వెలుపల ఎదురుచూస్తున్న ప్రపంచం తీవ్రమైన ప్రమాదంలో ఉంది. భారతదేశంలో మనం అక్షరాలా వేడిని ఎదుర్కొంటున్నాం. 76% మంది భారతీయులకు నివాసంగా ఉన్న 57% భారతీయ జిల్లాలు ప్రస్తుతం తీవ్రమైన వేడి పరిస్థితుల కారణంగా 'అధిక' నుండి 'చాలా ఎక్కువ' ప్రమాదంలో ఉన్నాయని కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సిఇఇడబ్ల్యు) తన తాజా అధ్యయనంలో నివేదించింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణ వ్యవస్థల్లో మార్పులు విపత్తుల ప్రమాదకరమైన పెరుగుదలకు భారతదేశం కేంద్రంగా ఉంది.2025 వాతావరణ ప్రమాద సూచికలో భారతదేశం 1993 నుండి 2022 వరకు తీవ్ర వాతావరణ సంఘటనల వల్ల తీవ్రంగా ప్రభావితమైన దేశాలలో 6వ స్థానంలో ఉంది. హిమాలయ ప్రాంతం బహుళ విపత్తులను చూసింది. భూకంపాలు, కొండచరియలు విరిగిపడటం, హిమానీనదాలు, వరదలు, భారీ వర్షపాతం సంఘటనలు పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టానికి దారితీశాయి. ఒడిశా వంటి రాష్ట్రాలు తరచుగా తుఫానుల బాధితులుగా మారుతున్నాయి. దీనివల్ల భారీ స్థానభ్రంశాలు సంభవిస్తున్నాయి. అనేక భారతీయ రాష్ట్రాలు కాలానుగుణ వరదల కారణంగా పెద్ద ఎత్తున వినాశనాన్ని ఎదుర్కొంటున్నాయి. 2012– 2022 మధ్య సిఇఇడబ్ల్యు విడుదల చేసిన 2024 నివేదిక ప్రకారం, భారతదేశంలో 55% తహసీళ్లలో వర్షపాతం పెరగడంతో, అస్తవ్యస్త వర్షపాతం నమోదైంది. గ్లోబల్ వార్మింగ్, మెరుగైన గ్రీన్‌హౌస్ ప్రభావం దృగ్విషయం, అనియంత్రిత గ్రీన్ హౌస్ వాయు (జిహెచ్‌జి) ఉద్గారాలకు కారణమని చెప్పవచ్చు. ఈ ఉద్గారాలు శిలాజ ఇంధనాల విచక్షణారహిత వినియోగం, నిర్మాణం, తయారీ, వెలికితీత కార్యకలాపాలు, స్థిరమైన అభివృద్ధి వంటి విధ్వంసక అభివృద్ధి కార్యకలాపాల ఫలితంగా ఉన్నాయి.అటవీ నిర్మూలన, కాలుష్యం, వ్యర్థాల ఉత్పత్తి కారణంగా పర్యావరణ విధ్వంసం కూడా ఉంది. మన దేశం గ్లోబల్ వార్మింగ్ అసమాన ప్రభావాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, దాని శిలాజ ఇంధన ఆధారిత కార్బన్ ఉద్గారాలు 2023లో అమెరికా, చైనా తర్వాత ప్రపంచంలో 3వ అత్యధికంగా ఉన్నాయి. ఉద్గారాలను తగ్గించడానికి బొగ్గు ఉత్పత్తిని మందగించడానికి బదులుగా, భారతదేశం బొగ్గు ఉత్పత్తి 2024–2025లో రికార్డు స్థాయిలో 1047 మెట్రిక్ టన్నుల వృద్ధిని నమోదు చేసింది. ఇది గత సంవత్సరం నుండి 4.99% వృద్ధిని సూచిస్తుంది. మైనింగ్ చట్ట సంస్కరణలు బొగ్గు కోసం ఈ ప్రోత్సాహానికి సహకరించాయి. ప్రైవేట్ మైనింగ్‌ను సులభతరం చేశాయి. అభివృద్ధి కార్యకలాపాల కోసం విపరీతంగా జరుగుతున్న అటవీ నిర్మూలన అటవీ విస్తీర్ణంలో నష్టానికి దారితీస్తుంది. కార్బన్ ఉద్గారాలను పెంచడానికి దోహదం చేస్తోంది. అభివృద్ధి కార్యకలాపాలను సులభతరం చేయడానికి, 'సులభతర వ్యాపారం' కోసం పర్యావరణం, అటవీ, సహజ వనరులను నియంత్రించే రక్షణ చట్టాలను క్రమపద్ధతిలో రద్దు చేశారు. ఇది అటవీ మళ్లింపు, సహజ వనరుల దోపిడీ, అనాలోచిత, అధిక ప్రభావ ప్రాజెక్టులకు నిర్మాణ అనుమతులను సులభతరం చేయడానికి అనుమతించింది. భూమి, పర్యావరణం, సహజ వనరులపై హక్కును రక్షించడానికి పర్యావరణ, భూమి, స్వదేశీ రక్షకులు, ఉద్యమాలు చేసిన సుదీర్ఘ పోరాటాల తర్వాత అమలులోకి వచ్చిన విధానం, చట్టపరమైన, సంస్థాగత ప్రక్రియలు తీవ్ర బలహీనతలను ఎదుర్కొన్నాయి. తప్పులను క్రమబద్ధీకరించడం ద్వారా హక్కుల అమలును కష్టతరం చేస్తున్నాయి. చట్టాన్ని మార్చినప్పుడు, ఉల్లంఘనలకు పరిష్కారాన్ని పొందే ప్రభావిత వర్గాల హక్కులను ఇది తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రాజెక్టులకు అనుమతుల మంజూరును నియంత్రించే ముఖ్యమైన చట్టాలు గణనీయంగా బలహీనపడ్డాయి, వాటిలో 100కు పైగా సవరణల ద్వారా 2006లో పర్యావరణ ప్రభావ అంచనా నోటిఫికేషన్ (ఇఐఎ), 100కు పైగా సవరణల ద్వారా విచ్ఛిన్నమైంది. 2019లో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నోటిఫికేషన్, 1980లో అటవీ సంరక్షణ చట్టానికి ఇటీవల చేసిన సవరణలు, అనేక ఇతర చట్టాలు ఉన్నాయి. దీని వలన ఈ చట్టాలలో చేర్చిన విలువైన హక్కులు, రక్షణలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. పర్యావరణ అనుమతిని మంజూరు చేయడానికి ముందు కఠినమైన ఇఐఎ ప్రక్రియను అనుసరించకుండా ముందస్తు అనుమతి పొందకుండా అలా చేయడం చట్టవిరుద్ధం అయ్యే చోట, ప్రాజెక్టుల పర్యావరణ ప్రభావ అంచనాను మినహాయించడం, పరిమితులను మార్చడం ద్వారా, ఇప్పుడు కొన్ని ప్రాజెక్టులు కొనసాగడం సాధ్యమవుతుంది. చారిత్రకంగా, పర్యావరణపరంగా దుర్బలమైన, జీవవైవిధ్యం కలిగిన అటవీ ప్రాంతాలను రక్షించి, నివసించిన ఆదివాసీ వర్గాల వ్యక్తిగత, సమాజ హక్కులు 2006 అటవీ హక్కుల చట్టం, 1996 పంచాయతీల (షెడ్యూల్ ప్రాంతాలకు పొడిగింపు) చట్టాన్ని స్పష్టంగా ఉల్లంఘించడం, నీరుగార్చడం ద్వారా తిరస్కరిస్తున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యుత్ మొదలైన వాటికి సంబంధించిన ప్రాజెక్టుల కోసం, స్థానిక, ప్రభావిత వర్గాల ఉచిత ముందస్తు సమాచార అనుమతి (ఎఫ్‌పిఐసి)ని నిర్ధారించడానికి ప్రజా సంప్రదిం పులు, తప్పనిసరి ప్రక్రియలు తరచుగా దాటేస్తున్నారు. ఒకవేళ పబ్లిక్ హియరింగ్‌లను నిర్వహించినా, అవి తరచుగా మొక్కుబడిగా మారుతున్నాయి. చత్తీస్‌గఢ్, ఒడిశా, జార?ండ్, దేశంలోని ఇతర ప్రాంతాలలో అడవులు, సహజ వనరులను విధ్వంసం నుండి రక్షించడానికి, ఆదివాసీ హక్కులను నిర్ధారించడంలో ఏకకాలంలో పోరాటాలు కొనసాగుతున్నాయి. పర్యావరణ చట్టాలు కూడా సులభంగా మారాయి. ఎందుకంటే ముఖ్యమైన చట్టంలో ఎక్కువ భాగం నోటిఫికేషన్ల రూపంలో ఉంటుంది. అందువల్ల పార్లమెంటరీ చర్చ, సమీక్ష ప్రక్రియను తప్పించుకోవచ్చు. కొన్నిసార్లు ప్రజల నుండి అధికారిక అభ్యంతరాలు ఎదురైనప్పటికీ, సూచించిన మార్పులు లేకుండా, సంప్రదింపుల విధానాన్ని అవలంబించకుండా నోటిఫికేషన్లు ఆమోదిస్తూ ఉండడంతో ఇది తరచుగా ఓ లాంఛన ప్రాయంగా మారుతుంది. లేకపోతే, పార్లమెంటరీ వ్యవస్థలోకి చట్టాలు ప్రవేశించినప్పుడు వాటిని తీవ్రంగా వ్యతిరేకించాలనే రాజకీయ సంకల్పం, అవగాహన చాలా తక్కువగా కనిపిస్తుంది. దీనికి ఒక ఉదాహరణ విపత్తు నిర్వహణ చట్టం, 2005కు ఇటీవల పెద్ద సవరణలు వచ్చాయి. దాని వినాశకరమైన పరిణామాల కారణంగా బిల్లును సమీక్షకు పంపాలని పౌరసమాజం పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేసినప్పటికీ, దానిని విస్మరించారు. పెరుగుతున్న అస్థిరత, విపత్తు ప్రమాదం సమయంలో, ప్రజలు అనుభవించే నష్టాలను తగ్గించే రుణ ఉపశమనం, పరిహారం వంటి ముఖ్యమైన నిబంధనలను తొలగించడం బాధిత సమాజ హక్కులకు పెద్ద దెబ్బ. ఇంతలో, ప్రస్తుత అభివృద్ధి నమూనా మరింత విపత్తుకు దారి తీస్తున్నందున, విపత్తు కూడా అభివృద్ధిని నాశనం చేస్తుంది. ప్రణాళిక, అభివృద్ధి విధానంపై లోతైన పునరాలోచన అవసరం. ప్రస్తుత చట్టాలు కూడా అమలులో తీవ్రమైన లోపానికి గురవుతున్నాయి. నియంత్రణల సడలింపు, పర్యవేక్షణ, సమ్మతి లేకపోవడం వ్యాపారులు, ప్రాజెక్ట్ ప్రతిపాదకులకు చట్టాలను ఉల్లంఘించడానికి స్వేచ్ఛగా ఇస్తుంది.

# ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పెంచే లక్ష్యంగా నేటి నుంచి బడి బాట






**గుండాల, జూన్ 06( సూర్య ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలో జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా రూపొందించిన బడిబాట కార్యక్రమం నేటి(శుక్రవారం) నుంచి ప్రారంభం కానున్నది. ఇందులో భాగంగా బడీడు, బడి మానేసిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించనున్నారు. అందులో భాగంగానే గుండాల మండలం కేంద్రంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి బంగారు భవిష్యత్తును ఇవ్వాలని అన్నారు శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర బడ్జెట్లో 15% కేటాయించడం శుభ పరిణామం అని, ప్రభుత్వ పాఠశాలలను మౌలిక సదుపాయాలు. త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుత్తు, ఫ్యాన్లు ,మరమ్మత్తులు డిజిటల్ తరగతులు, రంగులతో ప్రభుత్వ బడుల రూపురేఖలను పూర్తిగా మార్చి వేసే దిశగా అడుగులువేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య, ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే లభిస్తుందని, ప్రైవేటు పాఠశాలల్లో కేవలం అంగు ఆర్భాటాలు తప్ప విద్యార్థిని సంపూర్ణ మానవునిగా తీర్చిదిద్దలేవని, విద్యార్థిని అన్ని రంగాలలో సంపూర్ణ మానవునిగా ఒత్తిడిలకు తట్టుకునే వ్యక్తిగా, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే వారిగా భారతదేశానికి శక్తివంతమైన యువకుల్ని అందించే శక్తి కేవలం ప్రభుత్వ పాఠశాలకే ఉందని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లల్ని చేర్పిస్తే ఆర్థికంగా కుటుంబము ఎదిగే అవకాశాలు చాలా ఉన్నాయని తల్లిదండ్రులు పిల్లలపై మమకారంతో మంచి చదువు అందించలే ఉద్దేశంతో ఎలాంటి అర్హతలు లేని ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి వాళ్ల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సూదగాని రామచంద్రయ్య గౌడ్ ఉపాధ్యాయులు గొడుగు బాలరాజు, జక్కర్తి రామకృష్ణ, కూరెళ్ల రవి, మందుల కృష్ణయ్య, రాణి, గంగ భవాని, కవిత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలి





**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 06( సూర్య ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా** సంస్థాన్ నారాయణపుర్ మండలం జనగాం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ఇప్పటికే సంస్థాన్ నారాయణపుర్ మండలంలో పలు గ్రామాల్లో ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది అన్నారు.శుక్రవారం 150 కి పైగా రైతులు భూసమస్యలపై దరఖాస్తులు అందచేశారు అని అన్నారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జుబేర్,పంచాయతీ కార్యదర్శి కొర్ర కిషన్ నాయక్,కారోబర్ లోడే యాదయ్య,రెవెన్యూ సిబ్బంది,గ్రామంలోని పలు పార్టీల నాయకులు,రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 06( సూర్య ప్రతినిధి ):** సంస్థాన్ నారాయణపుర్ మండలం జనగాం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి పథం కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులకు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి చందూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు తో కలిసి శంకుస్థాపన పనులను ముగ్గు పోసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో అర్హులైన లబ్దిదారులను గుర్తించి ఇండ్లు మంజూరు చేశామని, లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు గృహాలను నిర్మించుకోవాలని కోరారు. దశాబ్ద కాలంలో గత ప్రభుత్వం గ్రామంలో ఒక్క ఇళ్లు కూడా మంజూరు చేయలేక పోయింది అని ఎంతో మంది ఆశతో ఇండ్ల కోసం ఎదురు చూసి విసిగిపోయారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులందరికీ ఇండ్లు వచ్చేలా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుట్ల నర్సింహ, మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కప్పల నర్సింహ, గడ్డం శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుట్ల నర్సింహ,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర లక్ష్మయ్య,మంచాల దశరథ,నేరడి నర్సింహ, బొల్లెపల్లి భిక్షం,రెవెన్యూ ఇన్స్పెక్టర్ జుబేర్,హౌసింగ్ ఏఈ పవన్,పంచాయతీ కార్యదర్శి కొర్ర కిషన్ నాయక్, కారోబర్ లోడే యాదయ్య,యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



**సంస్థాన్ నారాయణపూర్,జూన్ 06( సూర్య ప్రతినిధి ):** యాదాద్రి భువనగిరి జిల్లా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వ్యాప్తంగా ఉన్న సర్పంచులను అరెస్టు చేయడం తీవ్రంగా తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్యకు పాల్పడుతూ రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ జిల్లాకు పర్యటన చేస్తే జిల్లాకు సంబంధించిన ప్రశ్నించే గొంతుకలను అర్ధరాత్రి ఇళ్ల ముందు పోలీసులను పెట్టి అరెస్టు చేయ్యడం సిగ్గుమాలిన చర్య.ఈ ప్రజా పాలనలో అరెస్టులు నిర్బంధాలు నా పరిపాలనంటే గ్రామాలలో అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సంబంధించిన సర్పంచులు అడుగుతే అర్ధరాత్రి పోలీసులను పెట్టి అరెస్టు చేయడమేనా మీ పరిపాలన. ఏందో ఈ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెప్పి శంకుస్థాపనలు చేయడం అర్థం కావడం లేదు. మా పెండింగ్ బిల్లులు చెల్లించమని 17 నెలలుగా ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇస్తూ గాంధీ మార్గంలో మార్గంలో నిరసనలు తెలుపుతూ మొత్తుకున్నా కనికరం లేని రాక్షస పాలన వద్దురా నాయన రేవంత్ రెడ్డి పరిపాలనని ప్రజలు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గుడ్ బై చెప్తారు. ఈ ప్రభుత్వం ప్రజల్ని దృష్టి మళ్లించాలంటే కాలేశ్వరం కమిషన్ అని ప్రతిపక్ష నేతలకు నోటీసులు ఇవ్వడం తప్పుడు ఆరోపణలతో నేతలను ఇబ్బందుల గురిచేయాలనే కక్షపూరిత రాజకీయాలతో ప్రభుత్వం నడిపిస్తూరని ప్రజలు గ్రహిస్తున్నారు.కావున మీరు ప్రజా పాలన మీద దృష్టి పెట్టి మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## ప్రైవేటు పాఠశాలలు వద్దు- ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్ యాదవ్




**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 06( సూర్య ప్రతినిధి ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల మహ్మదాబాద్ గ్రామపంచాయతీ లో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్ యాదవ్ కోరారు. అక్కడ ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, క్రీడాస్థలం,ఉదయం జావా మధ్యాహ్న భోజనం, శుభ్రమైన నీరు టాయిలెట్లు మొదలగునవి ఉంటాయని తెలియజేస్తూ అనంతరం ఇంటింటికి వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు చేర్పించాలని అభ్యర్థించారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కడగంచి అమరేందర్, టీచర్ రవికాంత్ , అంగన్వాడీ టీచర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో మాదిగలకు స్థానం కల్పించాలి ఎమ్మార్పీఎస్ డిమాండ్



**యాదాద్రి భువనగిరి, జూన్ 06( సూర్య ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావాలని ఉద్యమం చేసి జైలుకు వెళ్లిన వారిలో ఆత్మ బలిదానాలు చేసుకోని త్యాగాలు చేసిన వారిలో అత్యధికంగా మాదిగ బిడ్డలే ఉన్నారని అన్నారు ఆనాటి ఇందిరా గాంధీ కాలము నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీని కాపాడిన వారిలో మొదటి భాగంలో మాదిగలే ఉన్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇట్టి విషయాలను గమనించి మంత్రివర్గంలో ఇప్పటికైనా అవకాశం కల్పించాలి ఈ రాష్ట్రంలో మాలలకే 2 పదవులు ఇచ్చింది ఇంకో పదవి ఇస్తా అని పబ్లిక్ సిటీ చేస్తుంది పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలను ఎంత మోసం చేసిందో తెలిసిన విషయం కధ ఈ రాష్ట్రంలో అత్యదిక జనాభా కలిగిన మాదిగలకి మంత్రి పదవి ఇవ్వాలి డిమాండ్ చేస్తు లేనియెడల మం దకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరే కంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి ఎమ్మార్పీఎస్ శ్రీకారం చుడుతుందని హెచ్చరిస్తున్నాం.

## జయశంకర్ సార్ బడిబాట



**గుండాల, జూన్ 06( సూర్య ప్రతినిధి):** గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో టీచర్లు లేక పిల్లలు ఇబ్బందులకు గురి అయ్యే వారిని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలకు బోధించే అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షల్లో నియామకమై ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు చదువును బోధించడానికి వచ్చారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో గతంలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ప్రభుత్వ ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తున్నారని. వారు పూర్వ విద్యార్థుల సమ్మేళాలు కూడా ప్రతి పాఠశాలలలో నిర్వహించి వారి యొక్క విలువలను తెలుసుకున్నారని అన్నారు. పిల్లల తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరి వర్ధన్, వెంకట్రామిరెడ్డి, శశాంక్, భాను ప్రకాష్, వెంకటేష్, గ్రామస్తులు చలపతిరావు మలిపెద్ది వెంకటరెడ్డి, మొగిలిపాక వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల జన్మదిన వేడుకలు

మానవత్వానికి ప్రతిరూపంగా.. ప్రజాసేవే లక్ష్యంగా 'బీర్ల ఫౌండేషన్' ను స్థాపించిన బీర్ల



**గుండాల, జూన్ 06( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఆపద్బాంధవుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకల సందర్భంగా కేకు కట్ చేసి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు ఆశా వర్కర్లకు గ్రామపంచాయతీ సిబ్బందికి బీర్ల ఫౌండేషన్ తరపున గ్రామ నాయకులు చీరల పంపిణీ చేశారు. 1500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు తుర్కపల్లి మండలం తిమ్మాపురం గ్రామంలో జరగబోయే బహిరంగ సభకు మండలం నుండి వేలాది మంది తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు గ్రామస్తుల మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో బస్టాండ్ లేక ప్రయాణికుల అవస్థలు

-పాలకులు ఎందరు మారినా పట్టించుకోని దుస్థితి
-కనీసం బస్సు షెల్టర్ అయినా నిర్మించండి మహాప్రభో...



**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** మంత్రి పొంగులేటి ఇలాక పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో బస్టాండ్ బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేసవిలో వర్షాకాలంలో మండుటెండలలో వర్షాకాలంలో వర్షంలో బస్సులు కోసం ప్రయాణికులు నడి రోడ్డుపై నిలబడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎండలో వానలో బస్సుల కోసం నిలబడటానికి నిలువ నీడల్లేదు. పాలకుల ఎందరు మారిన నేలకొండపల్లి మండల ప్రయాణికుల చిరకాల సమస్య బస్సు షెల్టర్ సమస్య పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వ అధికారుల స్పందించి నేలకొండపల్లి సెంటర్లో బస్సు షెల్టర్ గతంలో నిర్మించి వదిలేసి ఉన్న బస్టాండ్ ని ఆధునికరించి ప్రజలకు అందుబాటులో తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ హామీ మేరకు పేదల కు ఇందిరమ్మా ఇండ్లు

కెసిఆర్ హాయం లో ఒక్క ఇవ్వలేదు..
కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డురం
కాంగ్రెస్ నేత జక్కలి ఐలయ్య యాదవ్







**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 06( సూర్య ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని ప్రతి పేదవారికి అంచాలంచాలుగా ప్రభుత్వం పక్క ఇల్లు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరది లోని లచ్చమ్మ గూడెం లో పలువురు లబ్ధిదారులు చేసిన ఇందిరమ్మా ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ పక్క ఇల్లు లేని పేదలకి ఇందరమ్మా గృహ నిర్మాణ పథకం తో పక్క ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పది సంవత్సరాల కెసిఆర్ పాలనా లో పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని.. అలాంటి బిఆర్ఎస్ వారు కాంగ్రెస్ ప్రభుత్వ పై విమర్శలు చేయడం విడ్డురం గా ఉందని విమర్శించారు. ఒక్క నియోజకవర్గం లో నే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నాయకత్వం లో 3500 ఇండ్లు మంజూరు చేశారని.. భవిష్యత్తు లో దీనికి నాలుగు రేట్లు ఇండ్లు వస్తాయాని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు పగిళ్ల శేఖర్,రామోజు కుమార్,బొడ్డు మల్లేష్, పాలకూరి కాషాయ్య,జెట్టి శంకర్,సిలువేరు యాదయ్య,విరమళ్ల జంగయ్య,జక్కలి శంకర్, పాశం లక్ష్మి ప్రసన్న,జక్కలి బాలయ్య,పురుషోత్తం,నవీన్, గణేష్, ఇస్మైల్,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పక్కగా అమలు చేస్తున్నాం

జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు
ఆసుపత్రి కిచెన్ రూమ్ తనిఖీ.. రోగులకు అందించే ఆహార పరిశీలన
ఆర్ఎంవో తో కలిసి వంటగదిలోనే భోజనం చేసిన సూపరింటెండెంట్



**వనపర్తి సూర్య ప్రతినిధి...** ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహారా నాణ్యత విషయంలో డైట్ ప్రకారం పక్కాగా అమలు చేస్తున్నామని జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు అన్నారు. శుక్రవారం జిల్లా జనరల్ ఆసుపత్రి మాతా శిశు సంరక్షణ కేంద్రాల్లోని వంట గదులను ఆర్ఎంఓ డాక్టర్ శివప్రసాద్ తో కలిసి తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, పంట గదిలోనే వండిన ఆహారాన్ని భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల హైదరాబాదులోని ఎర్రగడ్డ ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్ జరిగిందని, దీంతో అన్ని ఆసుపత్రిలో కూడా అలాగే జరుగుతుందనుకోవడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో గతం కంటే ఎంతో మెరుగైన ఫలితాలు సాధిస్తూ రోగులకు నాణ్యవంతమైన భోజనం అందిస్తున్నామని, మెనూ ప్రకారమే డైటీషియన్ ఆమోదంతో భోజనం అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు వైద్యులు భోజనం చేసిన తర్వాతే రోగులకు వడ్డించడం జరుగుతుందని, వంటగదిలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడం, క్వాలిటీ రైస్ వాడటం, తాజా కూరగాయలనే వాడటం, ప్రతి రోగికి గుడ్డు, అరటిపండు అందించడం కూడా జరుగుతుందన్నారు. డయాబెటిక్ రోగులకు సైతం చపాతీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎమ్మెల్యే మెగారెడ్డి నిత్యం ఆసుపత్రి పై పర్యవేక్షిస్తూనే ఉన్నారని, ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్త కథనాలు ప్రచారం చేయడం వల్ల సమాజానికి కూడా చేటు కలిగిస్తుందని అన్నారు.

# మహిళా ప్రాంగణంలో డ్రోన్ ట్రైనింగ్ ఈవి వెహికల్ మెకానిజం లో ఉచిత శిక్షణలు

జిల్లా మహిళా ప్రాంగనాధికారిణి డా.వేల్పుల విజేత



**ఖమ్మం (సూర్య ప్రతినిధి )** ఖమ్మం మహిళా ప్రాంగణంలో ఐటిఐ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులకు డ్రోన్ ట్రైనింగ్ మరియు ఈవి వెహికల్ మెకానిజం లో శిక్షణ ఇప్పించుట కొరకు సన్నాహాలు పూర్తయ్యాయి. ఆసక్తి కల ఐటిఐ పూర్తి చేసిన మహిళ అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తు ఫారాలను ఈ నెల నుండి 12 వరకు మహిళా ప్రాంగణం కార్యాలయం టేకులపల్లి ఖమ్మం నందు సమర్పించవలసిందిగా జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి డా.వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలిపారు. అప్లికేషన్ వెంట వారి యొక్క విద్యార్హత- ఐటిఐ సర్టిఫికెట్ కుల ధ్రువీకరణ ఆదాయ ధ్రువీకరణ ఆధార్ కార్డు మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ జతపరచవలసిందిగా తెలియజేశారు. జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రిన్సిపల్ ప్రభుత్వ ఐటిఐ ఖమ్మం వారి సహకారంతో ఇట్టి వినూత్న ట్రైనింగ్ లను ఏర్పాట్లు చేసినట్లుగా వేల్పుల విజేత తెలియజేసినారు. శిక్షణ కాలవ్యవధి ఒక నెల రోజులు మాత్రమే. అర్హత - 1 డ్రోన్ ట్రైనింగ్ - ఏదేని ట్రేడ్ లో ఐటిఐ పాస్ అయి ఉండాలి. 2. ఈవి వెహికల్ మెకానిక్ -ఐటీఐ డీజిల్ మెకానిక్ పాస్ అయి ఉండాలి. నేటి సమాజంలో ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు చాలా ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని కోరారు. డ్రోన్ ట్రైనింగ్ ద్వారా వ్యవసాయ ఉద్యానవన శాఖలలో ఉద్యోగాలు పొందేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని వాటిని సాధించడానికి ఈ డ్రోన్ ట్రైనింగ్ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈవి వెహికల్ మెకానిక్ శిక్షణ ద్వారా నేటి సమాజం లో విరివిగా వాడబడుతున్న ఈవి వెహికల్ మెకానిక్ గా ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అంతే కాకుండా ఈ కార్యక్రమం వారు నైపుణ్యం సంతరించుకొని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునేందుకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ట్రేడ్ లో కేవలం 30 సీట్లు మాత్రమే అందుబాటులో ఉండటంతో అభ్యర్థుల ఎంపిక మెరిట్ ఆధారంగా జరుపబడుతుంది.

**శిక్షణలు పూర్తిగా ఉచితం.**

నిరుద్యోగ యువతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేల్పుల విజేత తెలియజేశారు.

# రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం కాకముందే పక్కన పెట్టేశారు

-బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి




**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** రాజీవ్ యువ వికాసానికి 16 లక్షల 22 వేల అప్లికేషన్ లు వచ్చాయని అది వికాసం చెందక ముందే విధ్వంసం అయిందని బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఖమ్మం తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఊరిచ్చి ఊరిచ్చీ ఒక్క పీఆర్సీ ఇస్తానంటున్నారు. 2వది ఆరు నెలల తర్వాత అంటున్నారు. అది హక్కుగా వచ్చేదే కదా? మీ గొప్పదనం ఏంటి? అని ప్రశ్నించారు. 6 గంటల పాటు జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలు కాదు కదా అర గ్యారెంటీ పైన కూడా చర్చ జరగలేదన్నారు. రాష్ట్రంలో ఒక ప్రభుత్వం ఉందని ప్రజలను నమ్మించడం కోసం క్యాబినెట్ సమావేశం పెట్టినట్టుంది. ఇదే జిల్లాకు చెందిన మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రవేశ పెట్టారు. కాబట్టి, దాని పై క్యాబినెట్ లో ఎందుకు చర్చించలేదో చెప్పాలన్నారు. ప్రజల సమస్యలు చర్చించడానికి కాదు. ప్రజా వ్యతిరేకత కప్పి పుచ్చడం కోసం ఈ క్యాబినెట్ మీటింగ్ పెట్టారు. ఈ క్యాబినెట్ మీటింగ్ లో తీసుకున్న నిర్ణయాలు చూస్తే ప్రజల సమస్యలు దూరం చెయ్యడానికి పాలన పై చిత్తశుద్ధి తో పెట్టినట్టు లేదు. యువత ఎంతో ఆశగా ఎదురుచూసిన ఉద్యోగ నోటిఫికేషన్ ల పై ఊసే లేదు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యోగాల పై మాట్లాడుతారు అనుకున్నాం. ఆఖరికి క్యాబినెట్ సమావేశంలో కూడా ఉద్యోగాల ఊసే లేదన్నారు. పైగా ఎక్కడ మీటింగ్ పెట్టినా ఎక్కడ ఉద్యోగాల అంశం వచ్చినా 60 వేల ఉద్యోగాలు నేనే ఇచ్చామని బుకాయిస్తున్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు అపాయింట్మెంట్ లీటర్లు ఇచ్చి నేనే ఇచ్చానని పోజులు కొడుతున్నారు. ఇది చూస్తుంటే రేవంత్ రెడ్డి వ్యవహారం మంది పెళ్ళిళ్ళలకు మంగళహారతి పెట్టినట్టు ఉంది. స్వయంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంత అబద్ధాల కొరుగా పట్టపగలే అబద్ధాల నిజం చెయ్యడానికి సిగ్గు లేకుండా ప్రయత్నం చేస్తుంటే ఇంకెవరు నమ్ముతారు అందుకే నిస్సిగ్గుగా నన్నెవరూ నమ్మడం లేదు. దొంగను చూసినట్టు చూస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. నీలాంటి వాణ్ణి అలాగే చూస్తారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు బడ్జెట్ లేదు. పాఠశాలల మూసివేస్తున్నారు యూనివర్శిటీ భూములు అమ్మేస్తారని ఆరోపించారు మొత్తం తెలంగాణ అస్తిత్వం తోని సంబంధం లేని వ్యక్తుల ఆనవాళ్ళు తెలంగాణ లో పెట్టడానికి కంకణం కట్టుకున్నారు అన్నమాట. మొన్న సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు, ఈ రోజు ఈ నిర్ణయం. కేవలం వాళ్ళ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడం కోసమే ఈ నిర్ణయం. కానీ, తెలంగాణ యోధుల పేరు ఏదైనా పెట్టాలి. మొత్తానికి రాష్ట్రంలో ప్రజలను పట్టి పీడిస్తున్న సమస్యలను కాక ప్రభుత్వాన్ని పట్టి పీడిస్తున్న కొన్ని సెలెక్టెడ్ సమస్యలను మాత్రం పరిశీలన చేసిల్లు. ఆ మంత్రివర్గమే పుచ్చు పట్టిన పందిరి గుంజతోని పందిరేసినట్టు ఉంది. వాళ్ళ నుండి ఇంతకంటే ఎక్కువ ఆశించడం కూడా వృథానే అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ లీగల్ సెల్ నాయకులు బిచ్చాల తిరుమలరావు గుండ్లపల్లి శేషగిరిరావు సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి మహమ్మద్ రసూల్ నాయకులు బంక మల్లయ్య కోటి అనంత రాములు ఉద్యమకారులు కోడిరెక్క ఉమాశంకర్ నెమలికొండ వంశీ దరిపెల్లి వీరబాబు యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన రాపోలు యాదగిరి



**సూర్య ప్రతినిధి మర్రిగూడ** నల్గొండ జిల్లా మర్రిగూడ మండల్ శివన్నగూడ గ్రామానికి చెందిన బాలుడు బల్లెం ప్రణయ్ గత కొన్ని నెలలుగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషాదకర పరిస్థితిని తెలుసుకున్న రాయపోలు యాదగిరి గారు మానవత్వాన్ని చాటుతూ బాధిత కుటుంబానికి లక్ష రూపాయలు 100.000 ఆర్థిక సాయం అందజేశారు బాలుని తల్లిదండ్రులు యాదగిరి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ తమ చిన్నారి ప్రాణాలను రక్షించేందుకు చేసిన సహాయం మరువలేమ అని అన్నారు సందర్భంగా స్థానికులు గ్రామస్తులు రాయపోలు యాదగిరి గారిని సహృదయ తను ప్రశంసించారు ఈ సంఘటన మాన వీయతకు జీవంగా నిలిచింది

## ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన మర్రిగూడ మండల మాజీ జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి గారు



**సూర్య ప్రతినిధి మర్రిగూడ** శుక్రవారం రోజున కుదుబాక్స్ పల్లి సాయి బండ తండ గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి గారు వారితో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జంగయ్య సిపిఐ కార్యదర్శి మేతరి యాదయ్య పందుల పండు గౌడ్ మొహమ్మద్ జావిద్ గౌడ్ పోతురాజు ఆంజనేయులు మహేందర్ పాల్గొన్నారు

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

**-ముస్లిం మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం ఫౌండర్ నజీరుద్దీన్**



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని ముస్లిం మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం ఫౌండర్ నజీరుద్దీన్ అన్నారు.బక్రీద్ పండుగలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గల ముస్లిం సోదరులకి గ్రామీణ వైద్యులందరికీ బక్రీద్ పండగ శు భాకాంక్షలు తెలిపారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని దుర్గ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ త్రిపుర జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే కళాశాల సిబ్బందితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యాసంస్థలు పాటుపడాలని సూచించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విద్యారంగంలో సమగ్ర అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో కళాశాలలు ముందుకు రావాలని ఆయన కోరారు. అలాగే, విద్య ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా ఫీజుల విషయంలో కొంత వెసులుబాటు చూపించే దిశగా యాజమాన్యాలు చొరవ చూపాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని, నాణ్యతతో కూడిన బోధన, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు కాలేజీ ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను శ్రీ త్రిపుర జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ సి.హెచ్. సురేష్ బాబు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, నాయకులు నత్తి ధనుంజయ, భాస శ్రీనివాస్, గట్టయ్య, శ్రీధర్ గౌడ్, లక్ష్మారెడ్డి, కోట పవన్ కుమార్, రాము, ప్రిన్సిపల్ రాజు నాయక్ చౌహాన్, వైస్ ప్రిన్సిపల్ సుధా సింగ్, నోముల మల్లేష్, రామారావు, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ పేరుతో బిల్డర్ కు బెదిరింపులు



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మణికొండ అల్కాపూరి కాలనీలో కొందరు సీనియర్ సిటిజన్స్ పేరుతో ఓ ప్రముఖ బిల్డర్ ను బెదిరిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. సీనియర్ సిటిజన్స్ కాబట్టి తమను ఎవరూ ఏమీ అనరు అనే ధైర్యంతో బిల్డర్ ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు వీళ్లు. ఆ బిల్డర్ దగ్గర ఫ్లాట్ బుక్ చేసుకుని, ఎక్కువ డబ్బులు తిరిగి రాబట్టేందుకు ప్లాన్ చేసిన ఈ సీనియర్ సిటిజన్స్ ఓ గ్రూప్ గా ఏర్పడి బిల్డర్ ను బెదిరిస్తున్నారు. బిల్డర్ కార్యాలయానికి వెళ్లి సెక్యూరిటీతో గొడవపడ్డారు. వాట్సాప్ లోనూ బిల్డర్ ను దూషిస్తూ మెసేజ్ లు పంపుతున్నారు. సీనియర్ సిటిజన్స్ అనే ముసుగులో ఓ గ్యాంగ్ లా తయారై ప్రొఫెషనల్ గా ఉండే బిల్డర్స్ పై దౌర్జన్యం చేస్తున్నారు. అల్కాపురి కాలనీలో ఇలాంటివి గతంలో ఎప్పుడూ చూడలేదని పలువురు స్థానికులు వాపోతున్నారు. వీరిని చట్టపరంగానే ఎదుర్కోవాలని బిల్డర్ భావిస్తున్నారు. దౌర్జన్యం చేస్తున్న ఈ సీనియర్ సిటిజన్స్ గ్యాంగ్ పై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక సమావేశం



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** పిల్లల భవిష్యత్తు బలంగా ఉండాలంటే బేసిక్ విద్య బలంగా ఉండాలని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న సానుకూల మార్పులకు మనం సమర్థంగా మద్దతు ఇవ్వాలని, సమాజంలో స్థిరమైన మార్పు రావాలంటే పిల్లలకు మంచి విద్యా వాతావరణం కల్పించడమే మార్గం అని వివరించారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, ఆశ వర్కర్లు, యువత తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు ఇకపై ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడుతూ నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు. అనుభవజ్ఞ టీచర్లు, మౌలిక వసతులతో పిల్లలకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన కొనసాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ..
కార్యక్రమం చివర్లో విద్యా ప్రమాణాలపై చర్చ జరగడంతో పాటు, తల్లిదండ్రుల నుండి సూచనలు, అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు అనిత, మాధవి, ఆర్పీ హేమలత, ఆశ వర్కర్లు రేణుక, లక్ష్మి, మాన్యమ్మ, మంగ, ఉపాధ్యాయులు వినోద్, పార్వతి, విజేశ్వరి, హెల్పర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివరాజ్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి





**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట గ్రామంలో మరాఠా యోధుడు, హిందూ హృదయ సామ్రాట్, హిందూ ధర్మ స్థాపనకై కృషి చేసిన వీరుడు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణలో ఆయన పాల్గొని ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టీపీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్,గండిపేట్ మండల అధ్యక్షులు అశోక్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు అమరేందర్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, ఉషారాణి, శివారెడ్డి, దుర్గేష్ యాదవ్, స్థానిక నాయకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.


# మణికొండ మున్సిపాలిటీలో





**మణికొండ స్థానిక నాయకులు సీతారం ధూళిపాళ**

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ స్థానిక నాయకులు సీతారం ధూళిపాళ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కలసికట్టుగా శుక్రవారం గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 6 అబ్దుల్ కలాం పార్క్ పరిసర ప్రాంతం, పుప్పాలగూడ గ్రామం, స్మశాన వాటికలను సందర్శించారు. అబ్దుల్ కలాం పార్క్ పరిసర ప్రాంతాల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉండడం వాటి మరమ్మతులు చేపట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయవలసి అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతినిత్యం దాదాపు 30 మంది విశ్రాంత అధికారులు, వయోజనులు పార్కు అభివృద్ధి కొరకు శ్రమిస్తున్న విషయం చాలా సంతోషం కలిగించిందన్నారు. ప్రస్తుతం మెహదీపట్నం బస్సు డిపో నుంచి వైయస్సార్ కాలనీ వరకు రవాణా సౌకర్యం కలదన్నారు. ఈ బస్సు సౌకర్యాన్ని అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 30 వరకు పొడిగించాలని స్థానికులు కోరుతున్నారు. పుప్పాలగూడ స్మశానవాటిక అభివృద్ధి కొరకు మున్సిపాలిటీ లక్షలు ఖర్చు చేసి కనీసం నీటి అవసరాలు ఏర్పాటు చేయకపోవడం అత్యంత శోచనీయమన్నారు. ఇక అపర కర్మలకు నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉండడం మున్సిపాలిటీ పని తీరుకు అద్దం పడుతుందన్నారు. పుప్పాలగూడ శివనగర్ కాలనీ సర్వేనెంబర్ 161 మున్సిపల్ పార్క్ స్థలం ఖబ్జాకు గురై బహుళ అంతస్తు సముదాయం నిర్మాణం జరుగుతుంటే మున్సిపాలిటీకి చీమ కుట్టినట్టుగా కూడా లేకపోవడం అక్రమ నిర్మాణాల పరాకాష్టగా పేర్కొనవచ్చన్నారు. ఎందెందు వెతికినా అందందు కలదు వీధి కుక్కల బెడద అన్న చందాన అల్కాపూర్ టౌన్షిప్ లో అన్ని రోడ్డులలో వీధి శునకాల బెడద తీవ్రంగా ఉందని పలువురు తెలియజేసినా, మున్సిపాలిటీ అధికారులకు నిమ్మకునీరెత్తినట్టు కూర్చోవడం, రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల కార్యక్రమంలో వీధి కుక్కలను నామమాత్రంగా అక్కడక్కడ ఫోటోలకే పరిమితమై పట్టుకున్నారు. టీం ఫోర్ బహుళ అంతస్తు సముదాయం వారి స్వార్థ అవసరాల కోసం బాగా ఉన్న రోడ్డును తవ్వేసి వారి డ్రైనేజ్ కనెక్షన్ వేసుకోవడం, ఇప్పటికీ ఆ రోడ్డు నాలుగు సార్లు కుంగిపోవడం, చిన్నపాటి మరమ్మత్తులు చేయడం మునిసిపల్ అధికారులకు పరిపాటి గావడం వలన వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న విషయం తెలిసినప్పటికీ ఆదే రోడ్డులో డాంబారుతో స్పీడ్ బ్రేకర్ వేయడం ఎంత మేర ఉపశమనం కలిగిస్తుందో, నాణ్యతతో కూడిన ఇనుప గ్రిల్ తీసి త్రవ్వకాలు చేపట్టడం, ఇందుమూలంగా ప్రజల సొమ్ము ఎంత దుర్వినియోగం అవుతుందో సవివరముగా అధికారులు తేల్చి చెప్పాలని, ఈ రోడ్డు ధ్వంసం చేయడం తూ..తూ.. మంత్రంగా మరమ్మత్తులు చెయడం, పనికి రాని పనులు చేయడం పై దర్యాప్తు సంస్థ ద్వారా సమగ్ర విచారణ జరపాలని కోరారు. అవసరమైతే ఉన్నతాధికారులు ఈ సమస్యపై పరిష్కరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో



ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, సుమనళిని, షేక్ ఆరిఫ్, రమణ మూర్తి, బాబు, చెరుకూరి బాలాజీ, యాలాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో బడి-బాట కార్యక్రమం

**మాజీ కౌన్సిలర్ కే.రామకృష్ణారెడ్డి**







**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మణికొండలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా నిర్వహించడం జరుగుతుందని మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొండకల్ల రామకృష్ణా రెడ్డి అన్నారు. శుక్రవారం మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడి-బాట ఈ నెల 6 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాదానోపాధ్యాయులు దశరథ్ నాయక్ బడి -బాట ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పించి ఉచితమైన నాణ్యమైన విద్యను అందిస్తు పాఠశాల ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులతో పాఠశాల ఎంతో దినదిన అభివృద్ధి చెందుతూ, నాణ్యమైన విద్యాబోధన పాఠశాల ప్రత్యేకత అని అన్నారు. అదేవిధంగా పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేరని ఇందుకు గాను ఈ విద్యా సంవత్సరంలో పిటి అండ్ వాలంటీర్స్ టీచర్స్ నియమిస్తామని రామకృష్ణా రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బుదోళ్ల శ్రీరాములు, మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో పారిశుద్ధ్య నిర్వాహణకు ప్రత్యేక చొరవ

**కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**







**గండిపేట్, : సూర్య ప్రతినిధి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వాహణకు ప్రత్యేకంగా చొరవ చూపడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని 16వ డివిజన్ లోని శాంతి నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికారక చెత్తపై స్థానికులకు అవగాహన కల్పించారు. బక్రీద్ వేడుకలు సందర్భంగా వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పరవేయకుండా 6 వ డివిజన్ లోని పీ అండ్ టీ కాలనీలో మసీదు దగ్గర కవర్లు పంచారు. 15వ డివిజన్ లో వీధికుక్కల బెడదను నియంత్రించేందుకు నిర్వహిస్తున్న ఏబీసీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో పారిశుద్ధ్య నిర్వాహణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీ ఎస్ ఐసీ వెంకట్ రెడ్డి, శానిటరీ జవాన్లు వెంకటేష్, మల్లేష్, కృష్ణ, లక్ష్మీ నారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్ చెప్తే ఐటీ వాళ్లు మా ఆఫీస్‌కి వస్తారు

మంచు విష్ణు హీరోగా నటించి, భారీ బడ్జెట్‌తో నిర్మించిన సినిమా 'కన్నప్ప'. ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. కొన్నిరోజుల క్రితం ఈ మూవీకి సంబంధించిన హార్డ్ డిస్క్ దొంగతనానికి గురవడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయింది. అది దొరికిందా లేదా అనేది పక్కనబెడితే విష్ణు ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టేశాడు. ఈ క్రమంలోనే తెలుగులో రౌండ్ టేబుల్ పేరుతో ఓ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఇందులో కన్నప్ప బడ్జెట్ గురించి ఆసక్తికర విషయాల్ని వెల్లడించాడు. కన్నప్ప సినిమాకు బడ్జెట్ ఎంతయిందని ఇంటర్వ్యూయర్ అడగ్గా.. కచ్చితంగా మూడంకెల ఖర్చు అయిందని విష్ణు చెప్పుకొచ్చాడు. అయితే రూ.100 కోట్లు అయిందా? రూ.200 కోట్లు అయిందా? అని మరోసారి అడగ్గా.. ఈ ఏడాది ఇప్పటికే రిలీజైన చిత్రాల కంటే తమ 'కన్నప్ప' ఎక్కువని పేర్కొన్నడు. అలానే ఈ ఏడాదిలోనే విడుదలయ్యే పవన్ కల్యాణ్ 'ఓజీ' కంటే తమ మూవీ బడ్జెట్ ఎక్కువని క్లారిటీ ఇచ్చాడు. ఎంతో చెబితే ఐటీ వాళ్లు.. తన ఆఫీస్‌కి వస్తారు? ఎందుకు ఈ గొడవ? అని విష్ణు చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కన్నప్ప సినిమా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని గతంలో చెప్పిన మంచు విష్ణు.. గత కొన్నేళ్లుగా ఈ మూవీపైనే ఉన్నాడు. ఇందులో మంచు విష్ణు హీరో కాగా.. ప్రభాస్, మోహన్ లాల్, మోహన్ బాబు, కాజల్ తదితర స్టార్స్ ఇందులో నటించారు. దీంతో మూవీపై కాస్తంత బజ్ ఉంది. కానీ చాన్నాళ్ల క్రితం టీజర్ రిలీజైనప్పుడు మాత్రం కాస్త గట్టిగానే ట్రోలింగ్ వచ్చింది. కానీ తర్వాత మరో టీజర్ విడుదల చేసినప్పుడు మాత్రం అది కాస్త తగ్గిందని చెప్పొచ్చు. మరికొన్ని రోజుల్లో థియేటర్లలోకి రానున్న 'కన్నప్ప'.. విష్ణు కెరీర్‌ని ఎలా మారుస్తుందో చూడాలి?

## మైత్రీ మూవీ మేకర్స్ '8 వసంతాలు' నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

టాలీవుడ్ యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం '8 వసంతాలు  దాదాపు 7 సంవత్సరాల తర్వాత మెగాఫోన్ పట్టిన ఈ దర్శకుడు ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. '8 వసంతాలు  సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తుండగా.. ఈ సినిమాలో మ్యాడ్ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న అనంతిక సనిల్ కుమార్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి 2వ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. జూన్ 7న మధ్యాహ్నం 3:33 గంటలకు ఈ మూవీ నుంచి రెండవ టీజర్‌ను పంచుకోబోతున్నట్లు మైత్రీ ప్రకటించింది. ఇక ఈ సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రంలో అనంతిక సనీల్ కుమార్ శుద్ధి అయోధ్య అనే మార్షల్ ఆర్ట్స్ యోధురాలిగా కనిపించబోతుంది. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 365 రోజులని అంకెలతో కొలిస్తే ఒక సంవత్సరం%ా% అదే అనుభవాలతో కొలిస్తే ఒక వసంతం. 8 వసంతాలు అంటే '8 స్ప్రింగ్స్' ఇది 8 సంవత్సరాల కాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం, ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని ఎక్స్ ఫ్లోర్ చేయనుంది.






## హరిహర వీరమల్లు వాయిదా.. దానివల్లే ఆలస్యమన్న నిర్మాత

జూన్‌లో రిలీజవుతున్న పెద్ద సినిమాల్లో హరిహర వీరమల్లు  ఒకటి. జూన్ 12న ఈ మూవీ విడుదల కావాల్సి ఉంది. కానీ అది అయ్యే పనిలా కనిపించడం లేదని చాలారోజులగా ప్రచారం జరుగుతోంది. చివరకు అదే నిజమైంది. ఇప్పటికే పలుమార్లు సినిమాను పోస్ట్‌పోన్ చేసిన చిత్రబృందం తాజాగా మరోసారి మూవీని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాత ఏ.ఎం రత్నం వెల్లడించాడు.

**వాయిదా తప్పట్లేదు**

జూన్ 12న సినిమా మీ ముందుకు తీసుకురావడానికి ఎంతగానో ప్రయత్నించినప్పటికీ అది కుదర్లేదని పేర్కొన్నాడు. తప్పనిసరి పరిస్థితుల్లో వాయిదా వేయక తప్పడం లేదన్నాడు. హరిహర వీరమల్లును మరింత గొప్పగా మలచాలన్నదే తమ ప్రయత్నం అని, ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నామని వివవరణ ఇచ్చాడు. దీనికోసమే మరికాస్త సమయం అవసరమవుతుందని, అందరి ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చాడు.

**ఎప్పటికీ గుర్తుండిపోయేలా..**

ప్రతి దృశ్యం ఆశ్చర్యపరిచేలా, ప్రతి శబ్దం ప్రతిధ్వనించేలా, ప్రతి సన్నివేశం ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నాడు.. త్వరలో ట్రైలర్‌తోపాటు కొత్త విడుదల తేదీ ప్రకటిస్తాం అని తెలిపాడు. హరిహర వీరమల్లు సినిమాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## వెట్రిమారన్ 'వాడివాసల్' నుంచి తప్పుకున్న సూర్య?



రెట్రో సినిమాతో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చాడు నటుడు సూర్య. భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు సూర్య. ఆయన నటిస్తున్న చిత్రాలలో ఆర్జే బాలాజీ చిత్రంతో పాటు వెట్రిమారన్ వాడివాసల్, వెంకీ అట్లూరి చిత్రాలు ఉన్నాయి. సూర్య కెరీర్‌లో 45 సినిమాగా వస్తున్న ఆర్జే బాలజీ చిత్రం అటు మైథాలాజీతో పాటు యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తుంది. ఇదే కాకుండా వెంకీ అట్లూరితో తన 46వ సినిమా చేస్తున్నాడు సూర్య. ఇదిలావుంటే వెట్రిమారన్ దర్శకత్వంలో వాడివాసల్ అనే సినిమా కూడా సైన్ చేశాడు సూర్య. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి సూర్య తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజా వార్తల ప్రకారం వెట్రిమారాన్ తన తర్వాతి ప్రాజెక్ట్ శింబుతో చేయబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఇది వాడివాసల్ సినిమానా లేదా కొత్త ప్రాజెక్టా అనేది తెలియాల్సి ఉంది. అయితే, శింబు కూడా ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నారు. ఇప్పటికే కమల్ హాసన్ థగ్‌లైఫ్‌లో నటించిన శింబు ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్‌లను ఒకే చేశాడు. ఇందులో డ్రాగన్ దర్శకుడు అశ్వత్ మారిముత్తుతో ఒక సినిమా కాగా.. దేశింగు పెరియసామి, రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో సినిమాలు చేయనున్నాడు. మరోవైపు వాడివాసల్ ఆగిపోయిందా.. లేదా వాయిదా పడిందా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. 'వాడివాసల్' ప్రాజెక్ట్ చాలా కాలంగా ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. జల్లికట్టు నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనగా.. దీనికోసం సూర్య జల్లికట్టు శిక్షణ కూడా తీసుకున్నాడు. ఈ సినిమాను వీ క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్ థాను నిర్మించనున్నారు.



## బాహుబలి రీరిలీజ్.. రెండు పార్ట్‌లని ఒక్క పార్ట్‌గా ..

ప్రస్తుతం రీరిలీజ్‌ల ట్రెండ్ టాలీవుడ్ చాలా ఎక్కువైంది. పాత సినిమాలని ప్రత్యేక సందర్భాలలో రిలీజ్ చేస్తూ ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు తెలుగు సినిమాను ప్రపంచ వ్యాప్తి చేసిన బాహుబలి సినిమాని కూడా రీరిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మధ్య మహేష్ బాబు ఖలేజా రీరిలీజ్ చేయగా, ఈ మూవీకి భారీ స్పందన వచ్చింది. ఆ సినిమా సుమారు రూ.10 కోట్ల కలెక్షన్లను అందుకొని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పటికీ ఖలేజా థియేటర్లలో ఆడుతుంది.అంతక ముందు ప్రభాస్ వర్షం సినిమా రాగా, దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే బాహుబలి సినిమాను కూడా రీరిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభాస్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన బాహుబలి ఫ్రాంచైజ్ రెండు భాగాలుగా విడుదలై, ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాల క్రేజ్ ఇప్పటికీ ఏ మాత్రం తగ్గలేదు.బాహుబలి సినిమాల రీరిలీజ్ చేస్తే బాగుంటుందని పలు సందర్భాలలో ఫ్యాన్స్ తమ అభిప్రాయాలు చెప్పుకొచ్చారు. బాహుబలి సినిమాలను అక్టోబర్ 2025లో థియేటర్లలో రీ రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.అయితే ఫ్యాన్స్ కోసం టీమ్ ఓ ప్లాన్ వేసింది. బాహుబలి రెండు భాగాలను కలిపి ట్రిమ్డ్ వెర్షన్‌గా ప్రేక్షకుల ముందుకు తెచ్చే ఆలోచన చేస్తున్నారట. ఈ నిర్ణయం సినిమాను కొత్తగా అనుభవించాలనుకునే ప్రేక్షకులకు మరింత వినోదం అందిస్తుంది. బాహుబలి రెండు పార్టుల్లోని అనవసర సీన్స్ ను తీసేసి, బాగా ఇంట్రెస్టింగ్ ఎపిసోడ్స్ ను మాత్రమే ఉంచి ఓ భాగంగానే రిలీజ్ చేయాలని చూస్తున్నారట. ఇప్పటికే ఎడిటింగ్ వర్క్ ను కూడా మొదలుపెట్టారని అంటున్నారు. ఈ వార్తలు నిజమైతే బాహుబలిని ఒకే కథగా ప్రేక్షకులకి ముందుకు వచ్చి రీరిలీజుల్లో కూడా ట్రెండ్ సృష్టించడం ఖాయం అంటున్నారు. బాహుబలి సినిమా తరువాత టాలీవుడ్ పేరు మారు మోగిపోయిన విషయం తెలిసిందే.  ఈ మూవీ తరువాత ఎన్ని పాన్ ఇండియా సినిమాలు వచ్చినా.. బాహుబలి పేరు మాత్రం చరిత్రలో అలా నిలిచిపోతుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.